విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 19 డిసెంబరు 2024 8 పేజీలు

అర్జీల కుప్పలు

- పేరుకే రెవెన్యూ సదస్సులు
- కుప్పలు తెప్పలుగా వినతులు
- పరిష్కారం కాని సమస్యలు
- చేతులెత్తేస్తున్న అధికారులు

ప్రజల వద్దకే అధికారులు.. ప్రజల వద్దకే ప్రభుత్వం వస్తుంది.. స్థానిక సమస్యలను వినతుల రూపంలో ఇవ్వండి. వీలైనంతవరకూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే మార్గం చూస్తాం. రెవెన్యూ సదస్సులకు హాజరుకండి. సమస్యలను పరిష్కరించుకోండి.ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చే నినాదం ఇది. ఆర్భాటంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులకు అధికారులు హాజరవుతున్నారు. ప్రజలు కుప్పలు తెప్పలుగా అర్జీలు సమర్పిస్తున్నారు.రెవెన్యూ సదస్సులో సమస్యలు తీరిపోతాయని ఆశపడిన ప్రజలకు మాత్రం పరిష్కారం కనిపించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

విశాలాంధ్ర బ్యూరో -ఏలూరు : రెవెన్యూ సదస్సులకు సమస్యలపై కుప్పలు తెప్పలుగా వినతి పత్రాలు వస్తున్నాయి. వాటిలో భూ సమస్యలే అధికంగా ఉంటున్నాయి. భూ వివాదాలు, భూముల మంజూరు కోసం దరఖాస్తులు,ఇళ్లపట్టాలు వంటివి ప్రజల నుండి విరివిగా అందు తున్నాయి. వీటిలో అర్జీదారులకు నమ్మకం కలగడానికి అధికా రులు అక్కడికక్కడే కొన్ని ఆదేశాలను జారీ చేస్తుండగా కొన్ని సమస్యలకు సమయం తీసుకుంటామని చెబుతున్నారు. ప్రధానంగా భూము లకు సంబంధించిన అంశాల్లో ఆన్‌లైన్‌లో తండ్రి పేరు లేకపోవడం, అన్‌నోన్ అని పడడం తదితర సమస్యలపై పలువురు రైతులు అర్జీలు సమర్పించు కుంటున్నారు. వాటిని పరిష్కరిస్తామని అధికారులు చెబుతున్నా స్థానికంగా ఉండే తహసిల్దార్ కార్యాల యాల్లో అటువంటివి మార్చడానికి ఏమాత్రం అవకాశం లేకుండా పోతోంది. అవన్నీ జాయింట్ కలెక్టర్ పరిధిలో పరిష్కార మవుతాయని రెవెన్యూ అధికారులు తెలుపుతున్నారు. వెబ్‌ల్యాండ్‌లో వన్ బి అడంగల్‌లో ఏవైనా సరిదిద్దుకునే అంశాలు తహసీల్దార్ కార్యా లయంలో దొరకపోవడంతో ప్రతి అంశం జేసీ దృష్టిలో పెట్టాలని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తెలుపుతున్నారు. దీంతో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నా అవన్నీ ప్రజలకోసం నిర్వహిస్తామని చెబుతున్న కొన్నిసమస్యలకు ఇక్కడ పరిష్కారం దొరక్కపోవడంతో సదస్సులపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక తహసీల్దార్లను నిర్వీర్యం చేసి జాయింట్ కలెక్టర్ చేతిలో పగ్గాలు ▶మిగతా 2లో..

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి జిజిహెచ్‌లోని మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో బుధవారం ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కెవి రామయ్య అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల కరపత్ర ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి.స్వామిబాబు, కాకినాడ బ్రాంచి అధ్యక్షులు కె. మోహన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు విజయవాడలో ఈనెల 19వ తేదీన జరగనున్నాయని, ఈ మహాసభకు కాకినాడ జిల్లాలో ఉన్న మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ కార్మికులు తరలి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. యూనియన్ ▶మిగతా 2లో..

అక్రమ భూ కబ్జాలు, కట్టడాలను ఉపేక్షించం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణ పరిధిలో కొంతమంది రాజకీయ ప్రతినిధులుగా చెలామణి అవుతూ ప్రభుత్వ స్థలాలను సైతం కబ్జాలు చేసి లే అవుట్లు, భవనాలు నిర్మిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని, వాటిని ఉపేక్షించేది లేదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. బుధవారం అమలాపురంలోని కాపు కళ్యాణ మండపంలో జరిగిన అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా అల్లాడి స్వామి నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో మంత్రి సుభాష్ మాట్లాడారు. అమలాపురం బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమించుకుని లేఅవుట్లు వేస్తున్నారని వాటిపై చట్టపరంగా చర్యలు ▶మిగతా 2లో..

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

సమగ్రాభివృద్ధికి డిపిఆర్ సిద్ధం చేయాలి

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం/కొవ్వూరు : ఆదాయం లేకుండా నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు స్వీయ ఆర్థిక అభివృద్ది సాధ్యం కాదన్నది వాస్తవం అని ఆమేరకు వాస్తవికత ను అనుసరించి చర్యలు తీసుకోవాలని ఎవ్వరినీ ఇబ్బందులకు గురి చేయవద్దని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు.బుధవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆర్ఎమ్‌సికి చెందిన కార్యాచరణ ప్రణాళిక, 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో రూపొందించిన ముందస్తు ప్రతిపాదనలపై కలెక్టరు పి. ప్రశాంతి, రుడా ఛైర్మన్, స్థానిక శాసనసభ్యులు, మునిసిపల్ కమిషనర్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిపాదించిన పనులు, ఇంకా చేపట్టవలసిన పనులు, త్రాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ, పన్నుల వసూళ్ల పురోగతి తదితర అంశాలపై చర్చించారు. గతంలో పన్నులు వెయ్యనివి, పన్నులు వసూలు కాని వాటిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ వివరిస్తూ, మునిసి పల్ షాప్స్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు కొందరు సబ్ లీజుకు ఇచ్చారని, వాటికి సంబంధించి ఆక్షన్ వేయనున్నట్లు తెలిపారు. మురుగు డిసిల్టేషన్ పనులు యాంత్రీకరణ, మన్యువల్‌గా సమాంతరంగా నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. సఫాయి కర్మచారి పథకం కింద వాహనాలు సమకూర్చాలని, అందుకు సంబంధించిన లబ్దిదారులను గుర్తిస్తామన్నారు. అదే సమయంలో రానున్న 2027 గోదావరి పుష్కరాలు నేపథ్యంలో రాజ మహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ పరిధిలో ప్రతిపాదించిన పనులపై సమగ్రంగా చర్చించినట్టు తెలిపారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. చెత్త నుండి సంపద విద్యుత్ ఉత్పాదక దిశగా ▶మిగతా 2లో..

రూ. 30 కోట్లతో నూజివీడు మార్కెట్ యార్డు అభివృద్ధి

– రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి

విశాలాంధ్ర-నూజివీడు: నూజివీడు మామిడికి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును రూ. 30 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు.స్థానిక మార్కెట్ యార్డులో బుధవారం మార్కెట్ యార్డులో మామిడి మార్కెట్ సౌకర్యాల ఏర్పాటుపై రైతులు, వ్యాపారస్తులు, అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ▶మిగతా 2లో..

ప్రాంతీయ గ్రామ సుస్థిర అభివృద్ధి- లక్ష్యాలు అంశంపై శిక్షణ

విశాలాంధ్ర - పాలకోడేరు : పాలకోడేరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాంతీయ గ్రామ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనే అంశంపై ఎంపీడీవో వి. రెడ్డియ్య అధ్యక్షతన బుధవారం శిక్షణ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గ్రామ స్వరాజ్యం సాధించాలంటే మౌలిక

వసతుల కల్పనలో ప్రతి ఉద్యోగి పాలు పంచుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి పంచాయతీ పరిధిలో మంచినీటి వసతి, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల నిర్మాణం తదితర కనీస అవసరాలకు సంబంధించి ప్రభుత్వపరంగా వచ్చే వనరులను ఉపయో గించి పనులను పూర్తి చేయగలిగితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి రాంప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ,సర్పంచులు, సెక్రటరీలు, ఏఎన్ఎంలు, వీఆర్వోలు, ఎం ఎస్ కే లు, మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

జాకీర్ హుస్సేన్ మృతికి టీవీఎస్ రాజు సంతాపం

విశాలాంధ్ర - కామవరపు కోట : శాస్త్రీయ సంగీతానికి ప్రపంచ స్థాయిలో కీర్తి గడించిన జాకీర్ హుస్సేన్ మృతికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గౌరవాధ్యక్షులు సీనియర్ బుర్రకథ కళాకారులు సబ్బి కనకరావు, ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎస్ రాజు బుధవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. జాకీర్ హుస్సేన్ మృతికి తబలా డోలక్ తదితర వాయిద్య కళాకారులు శివ దాసు,సోంబాబు,ప్రముఖ బుర్రకథ కళాకారులు వీరమల్ల సత్యనారాయణ,ప్రముఖ జానపద కళాకారుడు ఎల్ ఆర్ కృష్ణ బాబు,కళాభిమానులు సాయిన రాఘవమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సాయి న కనకరాజు, సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు,సీనియర్ రంగస్థలం కళాకారుడు తిరుపతి రమేష్ బాబు,ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు బొడ్డు బుల్లబ్బాయి, తదితరులు తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ మృతికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

యార్డు అభివృద్ధి (1వ పేజీ తరువాయి)

ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నారన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పథకాలను అందిస్తున్నారన్నారు. నాణ్యమైన మామిడి దిగుబడి అందించి నూజివీడు మామిడి ఇమేజ్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులు,వ్యాపారులు, శాస్త్రవేత్తలపై ఉందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ నూజివీడు మామిడి పంటలో కార్బన్, రసాయనిక ఎరువుల వినియోగాన్ని నివారించి నాణ్యతను పెంచేలా రైతులలో అవగాహన పెంచుతామన్నారు.ఈ కార్యక్ర మంలో మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ లావణ్యవేణి, ఈఈ శ్రీనివాసరావు, నూజివీడు ఆర్డీఓ ఎం. వాణి , ఉద్యాన వన శాఖ అదనపు డైరెక్టర్ హరనాథరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మామిడి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త సీతామహాలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.

సిద్ధం చేయాలి (1వ పేజీ తరువాయి)

రాజమహేంద్రవరం, కాకినాడ మధ్య ఒక ప్రాజెక్ట్ ప్రతిపాదించనున్నట్లు తెలిపారు. కడప, అనంతపురం మధ్య ఒక్క ప్రాజెక్టును ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామన్నారు. నెల్లూరు.. గూడూరు మధ్య ఏర్పాటు చేసే వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ కు 15 రోజుల్లో టెండర్లు కూడా పిలుస్తున్నట్లు మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్, ఆర్ఎంసి ప్రత్యేక అధికారి పి. ప్రశాంతి గోదావరి పుష్కరాలు, నగరంలో రహదారుల అభివృద్ధి, మురుగు నీరు, వ్యర్థాల నుంచి ఆదాయ వనరులు అంశాలపై వివరించగా, నగరపాలక సంస్థ కమిషనర్ కేతనగార్గ్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతిపాదించిన పనులను వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆర్ఎంసి ప్రత్యేక అధికారి పి ప్రశాంతి, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకటరమణచౌదరి, ఆర్ ఎమ్ సి అధికారులు, రుడా, ఇతర సమన్వయ అధికారులు పాల్గొన్నారు.

ఉపేక్షించం (1వ పేజీ తరువాయి)

తీసుకుంటామన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అల్లాడి స్వామి నాయుడును అభినందించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన శాసనసభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిష్కరించాలి (1వ పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికులు కార్మికులకు, సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలని, సెలవులు మంజూరు చేయాలని, కనీస వేతనాలు రూ.26,000 అమలు చేయాలని, ప్రోవిడెంట్ ఫండ్, కార్మిక బీమా, వారాంతపు విశ్రాంతి సెలవులు, పండగ సెలవులు అమలు చేయాలని దశలవారి పోరాటాలు నిర్వహించిన ఏకైక సంఘం ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అని ఆయన అన్నారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి. స్వామిబాబు, కె.మోహన్‌రావు మాట్లాడుతూ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్‌కు ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున మద్దతు ఉంటుందని, సెక్యూరిటీ గార్డ్‌లకు ఏ సమస్యలు వచ్చినా వెంటనే సామరస్యంగా పరిష్కరించుకుంటా మని అన్నారు. కనీస వేతనం అమలు, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ కార్డులు మంజూరు తదితర సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు ఉద్యమ పోరాట స్ఫూర్తికి ఈ రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి వి. ప్రసన్నకుమార్, ఎన్.అనిల్, డి. మధు, జాన్ బాబు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

అర్జీల కుప్పలు (1వ పేజీ తరువాయి)

పెట్టుకోవడంతో స్థానిక తహసీల్దార్ కార్యాలయాలకు ప్రాధాన్యత తగ్గిపోతుందని అభిప్రాయాలు ఉన్నాయి. వెబ్ ల్యాండ్ వన్ బి అడంగల్‌లో సరి చేయాల్సిన అంశాలు స్థానిక తహసీల్దార్లకు వెసులుబాటు కల్పిస్తే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని పలువురు కోరుతున్నారు. ఇవి కాకుండా ఎప్పుడో రిజిస్ట్రేషన్ అయిన భూములు కూడా ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంతో ప్రజలు కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. అటువంటి సమస్యలకు స్పష్టమైన పరిష్కారాలను అందించలేక రెవెన్యూ అధికారులు సతమతమవుతున్నారు.

సర్వే నంబర్లతో సమస్యలు

సర్వే నంబర్లు ముఖ్యంగా కుటుంబ యజమాని చనిపోయినప్పుడు వారి వారసులు భూములు పంచుకున్నప్పుడు కాగితాలలో రాసుకున్న విధంగా కాక భూమిపై వేరే సర్వే నెంబర్లు వాస్తవంగా సాగు ఒక రైతు ఒక సర్వే నెంబరులో భూమి కొన్నట్లుగా దస్తావేజులో ఉండి వాస్తవంగా భూమిపై వేరే సర్వే నెంబరు లో అనుభవంలో ఒక రైతు దస్తావేజులో సర్వేనెంబర్ ఉదాహరణకు 36 అని రాసుకుని వాస్తవంగా ఆ భూమికి దూరంగా ఉన్న సర్వే నెంబర్ 69 లో అనుభవంలో ఉండడం. ఈ మూడు సందర్భాలలో తహసీల్దారు సవరణ దస్తావేజు రాసుకు రమ్మని రైతులకు సూచిస్తున్నారు. అమ్మిన వారు చాలా కాలం క్రితం మరణించి ఉంటారు. వారి వారసుల వద్దకు వెళ్లి సవరణ దస్తావేజు రాయమంటే వారు నిరాకరించే అవకాశం ఉంది. లేదా ప్రస్తుత భూముల ధరలను బట్టి సొమ్ములు డిమాండ్ చేసే ప్రమాదం ఉంది. ఇలాంటి కేసులలో సవరణ దస్తావేజు లేకుండానే తహసీల్దార్ క్షేత్ర పరిశీలన చేసి సరిహద్దు రైతుల, గ్రామస్తుల నుంచి వాంగ్మూలాలు తీసుకుని ప్రస్తుతం అనుభవంలో ఉన్న సర్వే నెంబర్ నిర్ధారిస్తూ వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేసి.. అడంగల్‌లో మార్పులు చేయవచ్చు. అలా జారీ చేసిన ఉత్తర్వులు శాశ్వతంగా రికార్డుగా భద్రపరిస్తే భవిష్యత్తులో వివాదాలకు తావు ఉండదు. ప్రభుత్వ స్థాయిలో నిబంధనలు తయారుచేసి తహసీల్దారులకు స్పష్టమైన కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేస్తే ఇలాంటి సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయి.

చేతులెత్తేస్తున్న రెవెన్యూ అధికారులు

ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ సదస్సులో అందుతున్న కొన్ని వినతి పత్రాలకు పరిష్కారాలు చూపలేక రెవెన్యూ అధికారులు చేతులెత్తేస్తున్నారు. ప్రధానంగా వన్ బి అడంగల్ కరెక్షన్,తండ్రి పేరు,యజమాని పేరు తప్పులు ఉండటం.. భూములు ఆన్ నోన్ అని ఉన్న వాటిని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు రిజిస్ట్రేషన్లకు అనుమతించడం లేదు. జగన్ ప్రభుత్వంలో అమలులోకి తీసుకు వచ్చిన 2.0 ప్రైమ్ విధానం ప్రకారం అన్ నోన్ పట్టా అని, వన్ బి అడంగల్ లో కనిపిస్తే అటువంటివి రిజిస్ట్రేషన్ కు అనుమతించబడటం లేదు.దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లినా ఆ సమస్యకు వారి వద్ద పరిష్కారం దొరకదని స్పష్టంగా చెబుతున్నారు. దీనిపై జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫైలు పెట్టాలని చెబుతున్నారు. ప్రజలకు సంబంధించిన ఏ సమస్యలైనా పరిష్కరించడానికి రూపొందించిన రెవెన్యూ సదస్సులో ప్రధానంగా రెవెన్యూ సమస్యలకే పరిష్కారం దొరకకపోవడంపై బాధితులు విమర్శిస్తున్నారు. జనవరి మొదటి వారం వరకు జరిగే ఈ రెవెన్యూ సదస్సులను ప్రతి మండలం, గ్రామపంచాయతీలోనూ నిర్వహిం చేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఎక్కడికక్కడ గ్రామాలలోని సమస్యలను వినతి పత్రాల రూపంలో అధికారు లకు అందజేయాలని కూడా సూచించింది. కానీ కొన్ని సమస్యలను స్థానికంగా పరిష్కరించడం కుదరకపోవడంతో రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి, అక్కడ నుంచి జాయింట్ కలెక్టర్ కార్యాలయానికి పంపవలసి వస్తుంది. దీనిపై రెవెన్యూ అధికారులు చిన్నచిన్న కరెక్షన్లో ఉండే ఫైళ్లను తమకే అప్పచెబితే బాగుంటుందని పలువురు తహసీల్దార్లు అభిప్రాయపడు తున్నారు.

నిరుత్సాహంలో రైతులు

ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న తమ సమస్యలు రెవెన్యూ సదస్సులో పరిష్కారం కాకపోవడంతో కొందరు రైతులు సర్వత్రా నిరుత్సాహంలో ఉంటున్నారు. భూములను ఆన్ లైన్ లో నమోదు చేయడం, నమోదైనవి తప్పుల తడకగా ఉన్న వాటిని సరి చేయడం వంటి అంశాలను పరిగణనలోనికి ఉంచుకొని ప్రధానంగా రైతుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా సదస్సులను రూపొందించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజు సభలు జరిగాయని, కొన్ని వందల పిటిషన్లు వచ్చాయని సమాచార సేకరణకే పరిమితం కాకుండా, వచ్చిన సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం చేయడమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం కావాలి. ప్రతి రెవెన్యూ అధికారి స్థాయితో నిమిత్తం లేకుండా తమ వద్దకు వచ్చిన ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి ఏ విధమైన ప్రలోభాలకూ లోను కాకుండా, ప్రతిఫలం ఆశించకుండా పనిచేస్తే నూటికి 80శాతం సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయి. ఆ దిశగా జిల్లా రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తుందని ఆశిద్దాం.

రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కలిదిండి: ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం

మండలంలోని ఆవకూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అనే విధంగా మండల మేజిస్ట్రేట్, అన్ని శాఖల అధికారులు మీ ముందుకు వస్తున్నారని, మీ భూములకు సంబంధించిన సమస్యలు వివరించి పరిష్కరించుకోవాలని కోరారు. ప్రతి పాస్ బుక్కు పై రాజముద్ర తప్ప ఎవరి ఫోటోలు వుండవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, టిడిపి మండల అధ్య క్షులు పోకల జోగిరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, సర్పంచ్ నరహరశెట్టి నరసింహ నాగేశ్వరరావు, (నరసయ్య) తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధిపై ముగిసిన శిక్షణ

విశాలాంధ్ర-లింగపాలెం: పంచాయతీల అభివృద్దే లక్ష్యంగా సర్పంచులకు, సచివాలయ సిబ్బందికి నాలుగు రోజులపాటు లింగపాలెం మండ లంలో నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. దాదాపు 160మందికి పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ ఇచ్చారు. పంచాయతీలు అన్ని విధాలుగా అభివృద్ధి

చెందాలని మౌలిక సదుపాయాలు,ప్రజల ఆరోగ్యం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వటం జరిగింది. ఎంపీడీవోవాణి, మండల పంచాయతీ విస్తరణ అధికారి రత్నకుమార్, మండల పరిషత్ కార్యాలయపు పరిపాలన అధికారి కళ్యాణి,ఐసిడిఎస్ సూపర్వైజర్ కుమారి, ధర్మాజీగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఎం.పి.హెచ్.ఓ పార్థసారథి తదితరులు శిక్షణ ఇచ్చిన వారిలో ఉన్నారు.

రెవెన్యూ సదస్సులలో సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-లింగపాలెం: రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అవు తున్నాయని లింగపాలెం మండల తహసీల్దార్ నజీమ్ అన్నారు. ఈ సదస్సులు రైతులకే కాకుండా సామాన్య ప్రజలకు ఉపయో గంగా ఉన్నాయని వివరించారు. మండలంలో బుధవారం నాటికి ములగలంపాడు, బాదరాల, వేముల పల్లి,

పుప్పాల వారిగూడెం, రంగాపురం పంచాయతీలలో సదస్సులు జరిగాయని వివరించారు. రైతులు, ప్రజలనుంచి వస్తున్న ప్రతి వినతిని పరిశీలించి పరిష్కరిస్తున్నామని అన్నారు. మండలంలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతుందని తెలిపారు. వేములపల్లి తోపాటు కొన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నా మని తెలిపారు. అధికారుల సూచనలను రైతులు అనుసరించాలని ఈ సందర్భంగా తహసీల్దార్ కోరారు.

ఉపాధ్యాయుల సెమీ క్రిస్మస్ వేడుక

విశాలాంధ్ర - లింగపాలెం: శాంతి, సమాధానాలకు ప్రతీక క్రిస్మస్ పండుగని,క్రీస్తు ఆదర్శాలతో ప్రతి ఒక్కరూ జీవనం సాగించాలని ములగలం పాడు ఆర్.సి.యం సంస్థ మతగురువులు సి. హెచ్. గాబ్రియేల్, మండల విద్యా శాఖ అధికారులు రామారావు, రవీంద్ర పేర్కొన్నారు. లింగపాలెం

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయు లంతా సెమీ క్రిస్మస్ వేడుకలను ఆర్.సి.ఎం.చర్చి ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ వేడుక ఐకమత్యానికి నిదర్శనంగా ప్రతి ఒక్కరూ పేర్కొన్నారు. ఈ వేడుకలో ఉపాధ్యాయ సంఘ నాయకులు సొంగా నాగేశ్వరరావు, కుటుంబరావు, నగరం శ్రీనివాస్, సతీష్, సాల్మన్ రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శత సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-కామవరపుకోట: సీపీఐ శత సంవత్సరాల వేడుకలను వాడవాడలా ఎర్ర తోరణాలు అలంకరించి ఘనంగా నిర్వహించాలని సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు పిలుపునిచ్చారు. బుధవారం గదుల రామస్వామి సిమెంట్ వర్క్స్ కంపెనీ వద్ద సిపిఐ మండల కార్యవర్గ సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు మాటూరి ధర్మారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న టీవీఎస్ రాజు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. దేశంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ఫలితాలను పేదలకు అందించిన ఘనత సిపిఐదేనన్నారు. రాష్ట్రంలో దున్నేవానిదే భూమి అనే నినాదంతో భూస్వాముల కబంధహస్తాల్లో ఉన్న భూములను ఆక్రమించి భూమిలేని పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత సిపిఐకి దక్కుతుందన్నారు. అటవీ బంజరు భూములను ఆక్రమించి పోరాటానికి సిపిఐ మండల సమితి శ్రీకారం చుట్టిందన్నారు. వన సంరక్షణ సమితుల ఏర్పాటుకు సిపిఐ చేసిన పోరాటం అనిర్వచనీయం అన్నారు. ఈ సమా వేశంలో మండల కార్యవర్గ సభ్యులు గుడేటి సత్యనారాయణ, చలమాల శ్రీనివాసరావు, తల్లిబోయిన రాములమ్మ, ఏఐటీయూసీ నాయకులు కోతాటి వెంకటేశ్వరరావు, మారం సత్యనారాయణ, బాలిన రమణారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆదా చేద్దాం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : విద్యుత్‌ను ఆదా చేస్తూ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని ఏపిఈపీడిసిఎల్ ఆధ్వర్యంలో కొయ్యలగూడెం పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ కరెంటు ఆదా చేయడం వలన, భావితరాల వారికి భరోసా కల్పించినట్టు అవుతుందని, విద్యుత్ ఆదా చేసి, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈడిఈ బి.వి. గోపాలకృష్ణ, కొయ్యలగూడెం, బయ్యనగూడెం ఏఈలు ఎస్.వి. రామారావు, పి.సాంబయ్య, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మోండలెజ్ కంపెనీ మేనేజర్ రాజేష్ రామచంద్రన్ తెలిపారు. టి నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోండలెజ్ కంపెనీ ఆగ్రో సంస్థల ఆర్థిక సహాయంతో రూ.25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్ డైనింగ్ హాల్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యా యులు బివిఎల్ స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోండలెజ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్లు రవీంద్ర, విజయ్ కుమార్, టెక్నికల్ ఆఫీసర్లు దేముడు, అయ్యనబాబు, మండల విద్యాశాఖాధికారులు, టి. రామ్మూర్తి, ఎస్. కళ్యాణి, ఉపాధ్యాయులు ఆర్ వి జి కృష్ణా రావు, ఫీల్డ్ ట్రైనర్ లక్కాము అశోక్ , కోకో రైతులు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం అభివృద్ధిలో భాగం పంచుకోవాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం అభివృద్ధికి, సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో భీమవరం సుందరీకరణ పనులపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భీమవరం అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. ఇప్పటికే ఏయే ప్రాంతాల్లో ఏయే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలో ప్రణాళికలను రూపొందించినట్టు తెలిపారు. ఆర్థిక వనరులను సమకూర్చేందుకు పలువురు దాతలతో కూడా చర్చించినట్టు పేర్కొన్నారు. వారు చేపట్టే పనులకు సంబంధించిన డిజైన్లను కూడా ఆర్కిటెక్చర్ ద్వారా రూపొందించినట్టు తెలిపారు. అమ్యూజ్మెంట్ పార్క్, లైవ్ డాల్ఫిన్స్ పార్క్, సైన్స్ పార్క్ తదితర పార్కులు నిర్మాణాలతో పాటు, ఉన్న పార్కుల అభివృద్ధి, ఖాళీ ప్రదేశాల్లో, రోడ్లు కూడళ్లలో ఆకర్షణీయమైన కట్టడాలు, ఫౌంటెన్ లు, లైటింగ్, ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఏర్పాటు, డివైడర్స్‌కు ఇరువైపులా అందమైన పెయింటింగ్స్, వెల్కమ్ ఆర్చిలు తదితరాల ఏర్పాటుకు ఆలోచన చేయడం జరిగిందన్నారు. భీమవరం అంటే ఒక ప్రత్యేకత రాష్ట్రమంతా తెలిసేలా ఆకర్షణీయమై కట్టడాలను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, లయన్ ఇంటర్నేషనల్ కె.కృష్ణంరాజు, మున్సిపల్ ఈఈ పి.త్రినాధ రావు, డిఈలు అప్పలరాజు, శ్రీనివాస్, రెహమాన్, ఏఈలు రవితేజ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

వందేళ్ల పండుగను ఘనంగా నిర్వహించాలి : సీపీఐ

విశాలాంధ్ర - కుక్కునూరు: సీపీఐ ఆవిర్భవించి వందేళ్ల పండుగను ఘనంగా నిర్వహించాలని సీపీఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి పిలుపునిచ్చారు.

బుధవారం ఉప్పేరులో జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో పాల్గొన్న వెంకటాచారి మాట్లాడుతూ సీపీఐ డిసెంబర్ 26న వందేళ్లు పూర్తి చేసుకుంటోందన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్త ఎర్ర వస్త్రం ధరించి ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, జిల్లా సమితి సభ్యులు కూరాకుల బాబూరావు, మడిపల్లి రమణయ్య పాల్గొన్నారు.

గండ్ర రామిరెడ్డి ఆశయాలు అనుసరించాలి

విశాలాంధ్ర-చింతలపూడి: గండ్ర రామిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా పార్టీ కార్యకర్తలు నిరంతరం పోరాడాలని సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య అన్నారు. బుధవారం ఎర్రగుంటపల్లి సిపిఐ కార్యాలయంలో గండ్ర రామిరెడ్డి ఆరవ వర్ధంతి సభ శాఖ కార్యదర్శి పుల్లూరి సోమశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల గురవయ్య మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలో రామి రెడ్డి ఎనలేనికృషి చేశారని, పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో గ్రామాల్లో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో వారికి అండగా ఉండి వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించే వారని కొని యాడారు. ప్రజా సంఘాల నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చింతలపూడి ఎత్తిపోతల పథకం పరిహారం వచ్చేంతవరకు భూ నిర్వాసి తులు పక్షాన సిపిఐ శ్రేణులు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ వర్ధంతి సభలో సిపిఐ నాయకులు జంగా రామచంద్రారెడ్డి, మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, దొంతకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు కారుమూడి రమేష్, గండ్ర శ్రీను, తలారి గంగరాజు, పుల్లూరి శ్రీరామా చారి, నార్పు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

'రవళి స్పిన్నర్స్'కు అవార్డు

విశాలాంధ్ర-తణుకు: విద్యుత్ వినియోగంలో, ఇంధన సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు రవళి స్పిన్నర్స్ సంస్థకు టెక్స్‌టైల్ విభాగంలో సిల్వర్ అవార్డు ను ప్రభుత్వ ఇంధన సంరక్షణ మిషన్ బుధవారం ప్రకటించింది. సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తిని రూఫ్ టాప్ సోలార్,విండ్ మిల్స్ ద్వారా తయారుచేసి, ప్రభుత్వ విద్యుత్తును తక్కువ వినియోగించుకోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించిందని సంస్థ జనరల్ మేనేజర్ ఈశ్వరన్ తెలిపారు. 20 వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును సంస్థ డైరెక్టర్,వైస్ చైర్మన్ వంక రవళి,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ద్వారా తీసుకోనున్నారని ఈశ్వరన్ తెలియచేశారు.

రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల్లో అల్లు ప్రతిభ

విశాలాంధ్ర- ఉంగుటూరు : విజయవాడ మాకినేని భవన్‌లో యు.టి.ఎఫ్. స్వర్ణోత్సవాలలో ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలు నిర్వహిం చారు. ఉంగు టూరు మండలం ఉప్పాకపాడు ఉపాధ్యాయులు అల్లు శ్రీను రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలలో బాల కార్మికుడు మూకాభినయంలో ద్వితీయ, ఝాన్సీ లక్ష్మీ భాయ్ బుర్ర కథలో అల్లు శ్రీను టీం రాజారావు,సోని ప్రథమ స్థానం సాధించారు. వీరికి జనవరి నాలుగు, ఐదు తేదీలలో కాకినాడ యూటిఎఫ్ స్వర్ణోత్సవాల లలో బహుమతులు అందజేస్తారు.రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలలో గెలుపు సాధించినందుకు అల్లు శ్రీనుని ఉంగు టూరు మండల విద్యాశాఖాధికారులు నిమ్మగడ్డ రవీంద్ర భారతి, భాస్కర్ కుమార్ , ఉపాధ్యాయులు అభినందించారు.

గణపవరం ఎంఈఓగా రాజేష్

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండల విద్యాధికారిగా ఎన్. రాజేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పెంటపాడు పోస్ట్ బేసిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ వీరవాసరం మండలం ఎంఈవో-1 గా అదనపు విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో రాజేష్, ఎంఈవో -2 గొర్రెల బాలయ్య, పెంటపాడు ఎంఈవో 2 టీవీ రామకృష్ణ, ఎంపీడీవో ఆర్ బేబీ శ్రీలక్ష్మి, పలువురు పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

జమిలితో అనర్థం

విశాలాంధ్ర -భీమవరం: దేశానికి, ప్రజాస్వామ్యానికి జమిలి ఎన్నికలు చేటు తెస్తాయని, ఫెడరల్ వ్యవస్థ కుప్పకూలిపోతుందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంక కృష్ణమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం భీమవరంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ జెపిసిలో బిల్లును ఏ విధంగా అయినా గెలిపించుకోవడానికి ఎన్డీఏ కుట్రలు చేస్తుందని జోస్యం చెప్పారు. దేశ వ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు కష్టసాధ్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాల్లో గెలిచిన విపక్ష ప్రభుత్వాలను ఏదో విదంగా కూలగొట్టి రాష్ట్రపతి పాలన విధించి మళ్ళీ జమిలి జరిగేంత వరకు అక్కడ కేంద్రమే పెత్తనం చేస్తుందని లంక వివరించారు. జమిలి బిల్లు పాస్ అయితే దామాషా పద్ధతిన జాతీయ పార్టీల ఎన్నికల గుర్తులతో ఎన్నికలు నిర్వహించాలని లంక సూచించారు.

కోర్టు టేబుల్ కేలండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -భీమవరం: ఐఏఎల్ జాతీయ కార్యదర్శి చెలసాని అజయ్ కుమార్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న కోర్టు టేబుల్



క్యాలెండర్-2025ను భీమవరంలో ఐఏఎల్ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ న్యాయ వాదులకు, కోర్టు సిబ్బందికి, పోలీసులకు కక్షిదారులకు టేబుల్ కేలండర్ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వై.వి.ఆనంద్, పి.అముల్యారావు, శ్రీనివాస్, పాల రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ప్రధాన మంత్రి సురక్షబీమా యోజన వంటి పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డిఎల్‌డిఓ రాజు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జరుగుతున్న ఎల్ ఎస్ డి జి శిక్షణ తరగతుల సమావేశానికి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల నుండి ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే నగదును సరైన మార్గంలో సద్వినియోగం చేసుకొని కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

చింతమనేనికి బాలుడి కుటుంబం కృతజ్ఞతలు

విశాలాంధ్ర పెదవేగి: తమ కుమారుడికి ప్రాణదాతగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరులోని సెయింట్ జేవియర్ హాస్టల్‌లో ఈ ఏడాది జులై నెలలో సహచర విద్యార్థి చేసిన పెట్రోల్ దాడిలో ఏలూరు రూరల్ మండలం గుడివాక లంక గ్రామానికి చెందిన ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల బాలుడు గాయ పడిన ఘటనలో విషయం తెలుసుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బాలుడిని మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించి ప్రాణహాని లేకుండా చూడాలని, బాలుడికి ఎలాగైనా అత్యుత్తమ చికిత్స అందించి కోలుకునేలా చేయాలని ఆసుపత్రి వర్గాలకు సూచించి, బాలుడి చికిత్సకు అన్ని విధాల అండగా నిలిచారు. బాలుడి కుటుంబ సభ్యులు దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని బాలుడితో సహ కలిసి తమ బిడ్డకు అన్ని విధాల అండగా నిలిచిన ఎమ్మెల్యే చింతమనేనికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు పరిశోధన వైపు మక్కువ చూపాలి

విశాలాంధ్ర - గణపవరం: విద్యార్థుల్ని పరిశోధన వైపు మళ్ళించే స్టడీ ప్రాజెక్టులు మహాభారతంలోని ప్రముఖ పాత్రలపై స్టడీ ప్రాజెక్టులు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులని గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. బుధవారం తెలుగు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు మహాభారతంలోని ప్రముఖ పాత్రల మీద ప్రత్యేక గ్రూప్ ప్రాజెక్టులను చేయడం జరిగింది. కమిషనరేట్ కళాశాల విద్య వారి సూచనల మేరకు విద్యార్థులకు నిర్వహించే ఇంటర్నల్ ఎగ్జామ్స్ 30 మార్కులకు ఉంటాయని,వాటిలో పది మార్కులు విద్యార్థులు చేసే స్టడీ ప్రాజెక్టుకు నిర్ణయించారని, దానిలో భాగంగానే విద్యార్థులు ఈ స్టడీ ప్రాజెక్టులన్నీ తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ జి వెంకటరమణ పర్యవేక్షణలో విద్యార్థులు ప్రాజెక్టు సమర్పించడం జరిగిందని ఆమె తెలిపారు. విద్యార్థులలో విశ్లేషణాత్మక పరిశోధనాత్మక ఆలోచనలు కలిగించే వినూత్న ప్రాజెక్ట్ వర్క్ ను విద్యార్థుల చేత చేయించినందుకు కళాశాల ప్రిన్సిపాల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ చైతన్య సోషల్ వర్క్ అధ్యాపకులు డాక్టర్ జి. వెంకట్రావు విద్యార్థులను, అధ్యాపకుడు వెంకటరమణను అభినందించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర - గణపవరం: గ్రామాలలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు సర్పంచ్ లు కార్యదర్శులు కృషి చేయాలని గణపవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఆర్ బేబి శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం గణపవరం ఎంపీపీ కార్యాలయంలో రెండో రోజు సర్పంచ్‌లు, కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ డిపార్మెంట్‌లోని పంచాయతీ కార్యదర్శి లకు, సర్పంచ్ లకు, మండల లెవెల్ అధికారులు లకు, సచివాలయం సిబ్బందికి రాష్ట్రీయ గ్రామ సౌరాజ్ అభియాన్ ఆధ్వర్యంలో రెండు రోజులు శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన సర్పంచ్ లకు కార్యదర్శులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కందుల రూపేష్ కుమార్ మాట్లాడుతూ త్రాగు నీటి ని సక్రమంగా వినియోగించు కోవాలని, ప్రతి గ్రామాన్ని ఓడిఎఫ్ రహిత గ్రామముగా తీర్చిదిద్దాడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ విస్తరణ అధికారి పల్లి వెంకట సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్‌ఓ జె.విల్సన్ బాబు మాట్లాడారు ఏపిఎం ఎస్ ఎస్ అమీరున్నీసా, ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-భీమడోలు: భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రమాదేవి అన్నారు.భీమడోలు పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి రైతుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పద్మావతిదేవి, సర్పంచ్ పాము సునీత, కూటమి నాయకులు ప్రత్తి మదన్, కరణం పెద్దిరాజు, ప్రవీణ్ పటేల్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - పాలకొల్లు : ప్రతి స్త్రీ మహిళా చట్టాలపై తప్పక అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో ఎన్. ఉమామహేశ్వరరావు అన్నారు. బుధ వారం పాలకొల్లు ఎంపీడీవో కార్యాల యంలో సుస్థిర అభివృద్ధి, లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం 2వ బ్యాచ్ బుధవారంతో ముగిసినట్లు తెలిపారు. గ్రామ సుపరిపాలనకు, గ్రామ అభివృద్ధికి లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలని సూచించారు. అప్పుడే సుస్థిర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాలకొల్లు మండల పరిధిలోని గ్రామ సర్పంచ్ లు. పంచాయతీ కార్యదర్శులు అన్ని సచివాలయాలకు సంబంధించిన సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వీరికి తొమ్మిది థీమ్స్ తోను, 17 గోల్స్ తోను, కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈవో పిఆర్ అండ్ ఆర్డి, తాళ్ళ మూర్తి బాబు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్ర మంలో వన్ స్టాప్ సెంటర్ లీగల్ అడ్వైజర్ పసుపులేటి దుర్గ, మహిళా చట్టాలపై అందరికీ అవగాహన కల్పించారు. ఆరుగురు ఎమ్ ఓటి లు ఒక్కొక్క టీమ్ పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగళ్ళ ఉమామహేశ్వరరావు, ఈఓపి ఆర్ డి. టి.మూర్తిబాబు. సిడిపిఓ సిహెచ్ ఇందిర, మండల ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సురేష్, ఏపిఎం ఎస్.వి ఆచార్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు కె. మల్లేశ్వరి, మంగ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **Vegesna Asha Jyothi**, wife of **Penumetsa Prudhvi Raju**, residing at 26-5-48, B/4, KVR Residency, DNR College Ground, Bhimavaram, West Godavari District, Andhra Pradesh, 534202, have changed my name from **Gadhi Asha Jyothi (old name)** to **Vegesna Asha Jyothi (new name)**. Henceforth, all my documents and correspondence will be under my new name, **Vegesna Asha Jyothi**.

భూ ఆక్రమణలు చేస్తే చర్యలు

విశాలాంధ్ర-చింతలపూడి: భూ ఆక్రమణలకు పాల్పడిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ డి.ప్రమద్వర హెచ్చరించారు. బుధవారం చింతలపూడి పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో పాల్గొన్న తహశీల్దార్ డి.ప్రమద్వర దృష్టికి పట్టణంలో స్మశాన భూమి, ప్రధాన రహదారి ఆక్రమణకు గురైందని ఫిర్యాదులు వచ్చాయి.ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రమద్వర మాట్లాడుతూ స్మశాన వాటిక భూమి ఆక్రమణ గురించి చర్యలు తీసుకుంటామని,ప్రధాన రహదారి ఆక్రమణపై సంబంధిత శాఖ ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. భూ ఆక్రమణలకు పాల్పడడం నేరమన్నారు.ఈ సదస్సు లో పలు సమస్యలపై దరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికి చర్యలు చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సి హెచ్ ధర్మరాజు,తాతి అప్పారావు, కె.శేష గిరిరావు,మన్యం సత్తిబాబు, తూము విజయ్ కుమార్,వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలి

విశాలాంధ్ర- ఉంగుటూరు: సచివాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ఉంగుటూరు మండల పరిషత్ సూపరింటెండెంట్ ఆంజనేయ బాబు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయ ఉద్యోగులకు శిక్షణా తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఆంజనేయ బాబు మాట్లాడుతూ.. శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిసోర్స్ పర్సన్, చేబ్రోలు కార్యదర్శి శ్రీనివాస్ పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

చికెన్ షాపులోకి దూసుకు వెళ్లిన వ్యాన్

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం వరదరాజపురం వద్ద బుధవారం ఉదయం త్రుటిలో ప్రమాదం తప్పింది. తాడేపల్లిగూడెం నుంచి గణపవరం వస్తున్న వ్యాను వరదరాజ పురం గ్రామం వచ్చేసరికి అదుపుతప్పి చికెన్ షాపులోకి దూసుకెళ్లింది. ఘటనలో రెండు మోటార్ బైకులు నుజ్జు నుజ్జు అయినట్లు స్థానికులు తెలిపారు. కాగా ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. ఈ ప్రమాదంలో కరెంట్ పోల్స్ పడిపోవడంతో గణపవరం చుట్టుపక్కల గ్రామాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కరెంటు లేకపోవడంతో కార్యాలయాల్లో, గృహాల్లో, పరిశ్రమల్లో ఇబ్బందులు పడ్డారు.

21న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర-ఏలూరు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల అభ్యర్ధన మేరకు జెడ్పి చైర్ పర్సన్ ఈనెల 21వ తేదీ శనివారం ఉదయం గం.10లకు జెడ్పి సమావేశపు మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు జెడ్పి ఇన్ చార్జి సిఇఓ డా.ఆర్. విజయరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులు హాజరు కావాలని కోరారు.ఈనెల 21వ తేదీ శనివారం మధ్యాహ్నం గం.2లకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు. సదరు సమావేశానికి సభ్యులు,అధికారులు హాజరు కావాలని కోరారు.

కేంద్రమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : కేంద్ర మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి తనపదవికి రాజీనామా చేయాలని మాల సంఘాల జేఏసీ కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ డిమాండ్ చేసారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానిస్తూ మాట్లాడుతూ దుర్మార్గమని పేర్కొన్నారు. అంబేద్కర్ అంబేద్కర్ అనడం ఫ్యాషన్‌గా మారిందని అన్నిసార్లు ఆలా అనడం కంటే దేవుని పేరు స్మరిస్తే స్వర్గంలో స్థానం దక్కుతుంది అని పార్లమెం ట్‌లో వ్యాఖ్యలు చేయడం అతని అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తక్షణమే క్షమాపణ చెప్పి రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన చేపడ తా మని తెలిపారు. ఎవడైనా అంబేద్కర్ని అవమానిస్తే సహించమని హెచ్చరిం చారు.

మహిళా క్రికెటర్లకు అభినందనలు

విశాలాంధ్ర - దేవరపల్లి : ఈనెల 20, 21, 22 తేదీలలో రాష్ట్ర స్థాయి మహిళా క్రికెట్ పోటీలు మచి లీపట్నంలో జరుగుతాయని దేవరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు ఓరుగంటి నాగరాజు తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం రాష్ట్ర స్థాయికి ఎంపికైన దేవరపల్లి మహిళా క్రికెట్ క్రీడాకారులను లో గోపాలపురం జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ డి సువర్ణ రాజు అభి నందించారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ప్రయాణ ఖర్చులు, క్రీడా దుస్తులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సువర్ణ రాజు పదివేల రూపాయలు అందజేశారు. క్రీడాకారులకు స్థానిక కెఎఫ్ 96 అధినేత భోజనం సదుపాయం కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు కట్నం గణేష్ ఉపాధ్యక్షులు శివ నాగ, పసుపులేటి శివనాగు ప్రసాద్, వీర్రాజు , దాసరి శేషారావు, జాజిమొగ్గలి శ్రీనివాస్, రహమతుల్లా, ఆకుల వీరబాబు పితటిలు నాగరాజు, మునేశ్వరరావు జన సైనికులు పాల్గొన్నారు

పంచాయతీలలో సంపద సృష్టించటానికి అధికారులు సమష్టిగా కృషిచేయాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : ప్రతి పంచాయతీ ఆర్థిక వనరులు సమకూర్చుకొని అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని డిప్యూటీ డైరెక్టర్ ఏ పీ ఎస్ ఐ ఆర్ డి జి రమణ పేర్కొన్నారు. దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పంచాయ తీలలో సంపద సృష్టించటానికి కార్యదర్శులు సిబ్బంది అధికారులు సమిష్టిగా కృషిచేసి లక్ష్యాన్ని అధిగమించాలని ఆయన సూచించారు. ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పంచాయతీలకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై రెండవ దఫా శిక్షణ తరగతులు నిర్వహిస్తామని అన్నారు. ఈ శిక్షణ తరగతులలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డ బ్యూఎస్ ఏఈఈ డి ఆర్ ఎస్ కుమారి పి ఆర్ ఏ ఈ డి వినోద్ కుమార్ ఈవో పి ఆర్ ఆర్ డి రాజారావు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి వెలుగు ఏపిఎం నాగలక్ష్మి , మండల పరిషత్ సూపరిండెంటెంట్ శాంతి, ఎర్నగూడెం సర్పంచ్ భరత్‌బాబు, లక్ష్మీపురం, కురుకూరు, ఎర్నగూడెం, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు

రామవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - అనపర్తి : శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు (గురువారం) శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ నేత్ర వైద్యశాల(నిడదవోలు) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. రామవరం గ్రామ పంచాయతీ ఆవరణ లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి నల్లమిల్లి మనోజ్ రెడ్డి ప్రారంభిచనున్నారు.హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అనుబంధ సంస్థ అయిన శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ నేత్ర వైద్యశాల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తుందని, ఉచిత వైద్య శిబిరంలో అత్యాధునిక విదేశీ పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్యులతో ఉచిత కంటి పరీక్షలు, దృష్టి దోషం కలిగిన వారికి అతి తక్కువ ధరలకు కళ్ళజోళ్ళు, ఆరోగ్యశ్రీ, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఫేకోమిషన్ ద్వారా కుట్లు లేని కంటి ఆపరేషన్ నిడదవోలులో ఉచితంగా చేయడం జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు.

21న ఏబీఎన్ కాలేజీలో మెగా జాబ్‌మేళ

విశాలాంధ్ర - కొవ్వూరు : నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు అన్నారు. డిసెంబర్ 21వ తేదీ బుధవారం కొవ్వూరు పట్టణంలో ఏబీఎన్ కాలేజీలో వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించు మెగా జాబ్ మేళా సంద ర్భంగా బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉదయం 9గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జాబ్ మేళా జరుగుతుందని 34 కంపెనీలు ఈ నెలలో పాల్గొంటారని అన్నారు యువతీ యువకులు ఈ సదా అవకాశాన్ని సద్విని యోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో' వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె లచ్చరావు మేనేజర్ శర్మ, కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామ కృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామ కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్, ఏబీఎన్ అండ్ పి ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మోహనరావు, నందిగం వెంకట సుబ్బారావు పాల్గొన్నారు

పురపాలక శాఖ మంత్రిని కలిసిన కాంట్రాక్టర్స్ అసోసియేషన్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం విచ్చేసిన పురపాలక మంత్రి నారాయణను బుధవారం ఏపీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కలిసి వారి గోడును విన్నవించుకున్నారు. 10 నెలల నుంచి ఏ విధమైన బిల్లులు చెల్లించడం లేదని ప్రభుత్వం మారి, మన ప్రభుత్వం వచ్చిందని ఆనందపడ్డామని మన ప్రభుత్వం వచ్చి కూడా 6నెలలు కావొచ్చినా బిల్లులు చెల్లించడంలో జాప్యం జరుగుతుందని కనీసం చిన్నచిన్న బిల్లులైన విడుదల చేస్తే మాకు కొంచెం వెసులుబాటుగా ఉంటుందని ఏపీ కాంట్రాక్టర్ అసోసియేషన్ కన్వీనర్ వేములపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సభ్యులు మంత్రి నారా యణకు విజ్ఞప్తి చేసుకున్నారు. నారాయణ సానుకూలంగా స్పందిస్తూ మరొక మూడు నెలల పాటు ఒడిదుడుకులు ఉంటాయని, త్వరితగతిన విడుదల అయ్యే లా చూస్తానని అసోసియేషన్ సభ్యులకు తెలి పారు. తమ విజ్ఞాపనను ఆలకించి స్పందించిన మంత్రి నారాయణ కు కన్వీనర్ వేములపల్లి శ్రీని వాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఆసోసియేషన్ సభ్యులు కృష్ణమూర్తి, ప్రసాద్ , లక్ష్మణరావు దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

మార్కెట్‌లోకి నాట్కో క్రాప్ హెల్త్ ఫైనాన్స్ నూతన ఉత్పాదనలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్లోని మంజీరా సరోవర్ హోటల్‌లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎన్ఏటి సిఓ క్రాప్ హెల్త్ సైన్స్ కంపెనీ వారు అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన సాంకేతిక పరిశోధనలతో రూపొందించబడిన నూతన ఉత్పాదనలు గ్లాంజ్, బోస్ నెట్ అసలేంద్ర నాసినులు నాట్ నెక్స్ కీటక నాసినిని మార్కెట్లోనికి విడుదల చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా రాజేష్ జేపీఎం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, సారా నరసయ్య సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ ఇండియా రామిరెడ్డి మాల కొం డయ్య జడం సౌత్ సేల్స్ అండ్ మార్కెటింగ్ గోపు అజయ్ రెడ్డి ఏపీ సేల్స్ అండ్ మార్కె టింగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేష్ చెవిఎమ్ మాట్లాడుతూ ది అల్టి మేట్ క్రాఫ్ట్ వారియర్ ఎన్ఏటి సి ఓ క్రాఫ్ సైన్స్ విస్తృత శ్రేణి వివిధ పంటలలో సమర్థ వంత మైన వ్యాధి నియంత్రణను అందించడానికి రూపొందించిన అత్యాధునిక శిలీంద్ర నాసిని అయినా గ్లాంజ్ ఆవిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో ప్రముఖ కంపెనీగా పే రొందిన ఎన్ఏటి సీఈవో రైతులను శక్తివంతం చేసే పెన్నుతున్న ఉత్పత్తులను అభివృద్ధి చేయ డా నికి, పర్యావరణ స్థిరత్వాన్ని నిర్ధారిస్తూ పంట ఉత్పత్తికథను పెంచడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

సమష్టి కృషితో అభివృద్ధి సాధించాలి : ఎంపీడీఓ

విశాలాంధ్ర - రాజానగరం : ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా కలిసి సమిష్టి కృషితో గ్రామాల అభివృద్ధి సాధించాలని ఎంపిడీవో జె.ఈ. ఝాన్సీ చెప్పారు. మండల కేంద్రమైన రాజానగరం మండల పరిషత్తు కార్యాలయం, వెలుగు కార్యాలయం లో రెండు రోజులుగా గ్రామాలభివృద్ధి పై ఎంపిడివో ఝాన్సీ ఆధ్వర్యంలో మండల అధికారులు, సర్పంచులు,గ్రామ కార్యదర్శులకు అందించిన శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. కొత్త తుంగపాడు గ్రామ కార్యదర్శి హనుమంతరావు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఎంపిడివో ఝాన్సీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా, ప్రభుత్వ ఆదేశాలు మేరకు వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో సుబ్రమణ్యం, ఈవోపీఆర్డీ వాణి, కొత్త తుంగపాడు పంచాయితీ కార్యదర్శి హనుమంతరావు, వివిధ శాఖల అధికారులు,సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్కిల్ హబ్‌లో ఉద్యోగ, ఉపాధి శిక్షణలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ భవన ప్రాంగణంలో రాజమహేంద్రవరం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ "స్కిల్ హబ్‌లో", ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ ద్వారా 18 నుండి 45సం. వయోపరిమితి గల ఔత్సాహిక యువతకు, "హెల్పర్ ఎల క్ట్రిషియన్" వృత్తి శిక్షణ ద్వారా, ఉపాధి అవకాశాలను కల్పించేందుకై శిక్షణా తరగతులు ప్రారంభం కానున్నాయని నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ జున్నూరు రాజు, జిల్లా నైపుణ్యా భివృద్ధి సంస్థ -అర్బన్ స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎన్. రాజా కాలేజ్ సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. నిర్ణీత వేళలో బోధనతో శిక్షణా కార్యక్రమం రెండు నెలలు పైగా ఉంటుందని తెలిపారు. ఈ "హెల్పర్ ఎలక్ట్రిషి యన్" కోర్సు లో ప్రవేశానికి చదవడం, రాయడం సామర్థ్య త గలవారు అర్హులన్నారు. "హెల్పర్ ఎలక్ట్రిషియన్" కోర్స్ లో ప్రవేశం కోరే వారు ఫోన్ నెంబర్లను 9866443303, 9133912947 సంప్రదించాలని ప్రకటనలో కోరారు.

దేవాలయాల అభివృద్ధి కోరుతూ కేంద్ర మంత్రికి వినతి పత్రం

విశాలాంధ్ర - అనపర్తి : ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు సందర్భంగా సాంస్కృతిక, పర్యటకశాఖ కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ని బుధ వారం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కలిశారు. ఈ సందర్భం గా బిక్కవోలు శ్రీ లక్ష్మి గణపతి స్వామి, శ్రీ గోలింగేశ్వర కుమార సుబ్రహ్మణ్యే శ్వర స్వామి దేవాలయాలు, గొల్లల మామిడాడ శ్రీ సూర్య నారాయణ స్వామి, శ్రీ కోదండ రామాలయాలకు మౌలిక సదుపాయాలు, వసతులను టెంపుల్ టూరి జం "ప్రసాద్" స్కీం ద్వారా నిధులు మంజూరు చేసి అభి వృద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు స్వీకరించి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపినట్లు ప్రకటన విడుదల చేశారు.

రెండు లారీలు ఢీ, డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - గోపాలపురం : ఎదురుగా వచ్చి రెండు లారీలు ఒకదాన్ని ఒకటి ఢీకొన్న సంఘటనలో డ్రైవర్ మృతిచెందగా మరో ముగ్గురు తీవ్ర గాయాల పాలైన సంఘటన మండలంలోని జగన్నాధపురం గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు ఎస్సై సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంగళ వారం అర్ధరాత్రి హైదరాబాదు నుండి వైజాగ్ వెళుతున్న ట్యాంకర్ అదేవిధంగా మహారాష్ట్ర వెళుతున్న రెండు లారీలు ఒక దానిని ఒకటి ఢీకొనటంతో ట్యాంకర్ నడుపు తున్న మైలవరానికి చెందిన లారీ డ్రైవర్ ఎస్కే మస్తాన్ కాళ్లు విరిగి తీవ్ర గాయాలు కావడంతో విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఎస్కే మస్తాన్ అనే లారీ డ్రైవర్ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. ట్యాంకర్ యొక్క క్లీనర్ వేరొక లారీ డ్రైవర్ మరియు క్లీనర్లను ఒక ప్రైవేటు హాస్పటల్ తరలించారు. మృతుడు మస్తాన్‌కు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐకే సతీష్ కుమార్ తెలిపారు.

గ్రామాల అభివృద్ధి లక్ష్యాలకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : గ్రామాల్లో అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ సర్పంచ్‌లకు, కార్యదర్శులను, సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. రెండవరోజు బుధవారం జగ్గంపేట, కిర్లంపూడి మండల పరిషత్, వెలుగు కార్యాలయాల్లో వారికి అధికారులు శిక్షణ ఇచ్చారు. 2025- 26 సంవత్సరంలో ఏ విధంగా గ్రామాలను అభివృద్ధి చేయాలి అనే విషయాల గురించి వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఐసిడీస్ సిడీపీఓ ఎమ్.పూర్ణిమ, జగ్గంపేట ఎంపిడిఓలు ఏవిఎస్ చంద్రశేఖర్, పంచాయితీ విస్తారణాధికారి సూర్య భాస్కరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాంజీ, జగ్గంపేట, కాట్రావులపల్లి, రామవరం, మామిడాడ పంచాయితీ కార్యదర్శులు వి రాజంరాజు, వై గణేష్ బాబు, జివివిఎస్ కె ప్రసాద్, శేషగిరిరావు, వెలుగు ఏపిఎమ్ ప్రశాంతి, పాల్గొన్నారు.

మహిళల రక్షణకే పోలీసు : సీఐ

విశాలాంధ్ర - జగ్గంపేట : మహిళలకు రక్షణ కల్పించే విధంగా పోలీసు వ్యవస్థ ఉందని జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన జగ్గంపేట పంచాయితీ పరిధిలోని సీతానగరం వద్ద ఉన్న దేవి ఫిషరీస్ యూనిట్‌లో పనిచేసే మహిళలకు, ఒడిస్సా యువతులకు బుధవారం పోలీసులు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఒడిస్సా మహిళలు అభద్రతా భావానికిలోను కావాల్సిన అవసరం లేదని వారికి పోలీసు సోదరులు, మహిళా పోలీసులు రక్షణగా ఉన్నామన్నారు. ఎటువంటి వేధింపులు ఉన్నా పోలీసుల సహకారం కోసం 100, 9440796529 నంబర్స్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట, గండేపల్లి ఎస్‌ఐలు ఎస్సై రఘునాధరావు, ఎస్సై శివ నాగబాబు, దేవి ఫిషరీస్ ఆకాశ్, సురేష్, కిరణ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్సిటీ ప్రొఫెసర్ సుధారాణికి డాక్టరేట్

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న తిరుకోటి సుధా రాణికి జెఎన్‌టియు కాకినాడ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని ప్రధానం చేసిందని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా యం శ్రీనివాస రెడ్డి తెలిపారు.''మెషిన్ లెర్నింగ్ బేస్డ్ మెథడ్స్ ఫర్ ప్రోటీన్ సీక్వెన్స్ క్లాసిఫికేషన్ అండ్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్'' లో సమర్పించిన తీసిస్‌కి గాను జెఎన్‌టియుకే కాకినాడ నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి, ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సిలర్ డా ఎంబి శ్రీని వాస్, రిజిస్ట్రార్ డా జి సురేష్, ప్రో వైస్ ఛాన్సిలర్ అకడమిక్స్ డా ఎస్ రమాశ్రీ, విభాగాధిపతి డా కే స్వరూప, వివిధ విభాగాల డీన్ లు విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా పీజీ నియామకంపై హర్షం

విశాలాంధ్ర - కరప : నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా కరప మండలం వేములవాడ గ్రామానికి చెందిన పుణ్యమంతుల గంగ సత్యనారాయణకు ఇవ్వడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు దేవు వెంకన్న పీజీ సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కటకం శెట్టి బాబిని కలిసి పీజీ సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా పదవికీ కృషిచేసిన కటకం శెట్టి బాబీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నానని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని పీజీ సత్యనారాయణ పేర్కొన్నారు. నాకు ఇచ్చిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నెరవర్తిస్తానని పీజీ అన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి

విశాలాంధ్ర - అమలాపురం : జిల్లాలో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు అరికట్టాలని సీపీఎం 14వ జిల్లా మహాసభలలో రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా కూడా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, మహిళలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయనీ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత హిందుత్వ పేరుతో అవి మరింత ఎక్కువయ్యాయనీ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు సుబ్బరావమ్మ అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా ప్రధమ మహాసభలు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం నుండే కులవివక్షతపై పోరాడుతున్నదనీ కుల వ్యవస్థకు పునాదిగా ఉన్న ఫ్యూడల్ వ్యవస్థను కూకటి వేళ్ళతో పెకలించేందుకు అనేక విశాల పోరాటాలను చేసిందనీ అన్నారు. నాయకులు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ మనువాద మతోన్మాద కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని పార్లమెంటులో ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటం దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్య అని అంద్ర మాల్యాద్రి అన్నారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐవీ మాట్లాడుతూ జిల్లాలో లక్ష మంది పైబడి కౌలు రైతులు ఉంటే కనీసం సగం మంది రైతులకు కూడా అధికారులు కౌలు రైతు కార్డులు మంజూరు చేయలేదని అన్నారు. రైతులు వద్ద నుండి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వ నిబంధనలు అడ్డంగా మారాయని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోనసీమలో యానం నుండి అంతర్వేది వరకు రోడ్లు కాలువ గట్లకు ఇరువైపున ఉన్న కొబ్బరి చెట్లు పెద్దపెద్ద భూస్వాముల చేతుల్లోనే నేటికీ ఉన్నాయని ప్రభుత్వం వాటిని పేదలకు దళిత వర్గాలకు అప్ప చెప్పకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలోనే కొబ్బరి చెట్లు స్వాధీనం చేసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. టీడ్కో ఇల్లు బకాయిలను రద్దు చేస్తామని హామీని వెంటనే నిలబెట్టుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున పార్టీ తరఫున ఉద్యమం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అభివృద్ధి ప్రణాళికలు సమర్థవంతంగా అమలు చేయాలి

-ఎంపీడీవో వెంకటరామన్

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ వెలుగు కార్యాలయములో ఎంపిడిఓ బికెఎస్ఎస్ వెంకట రామన్ అధ్యక్షతన సుస్థిరమైన స్థిరమైన అభి వృద్ధి లక్ష్యాల 9 అంశములపై అందరు గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి రెండొవ రోజు శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్ర మములో అందరు గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది శిక్షణా కార్యక్రమములో పాల్గోన్నారు. ఈ శిక్షణా కార్యక్రమములో ఎంపిడిఓ బికెఎస్ఎస్ వెంకట రామన్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు అవగాహనతో మంచి పరిపాలన, అభివృద్ధి పనులు చేయుటకు ఎంతో ఉపయోగ పాడుతుందని ఉద్దేశంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. టిఓటిలుగా శిక్షణ పొందిన కెఎస్‌ఆర్ కృష్ణమాచార్యులు, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, ర్యాలి, మరియు యు చంద్ర శేఖర్, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, కట్టుంగ వారు శిక్షణ ఇచ్చారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

-గోపాలపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు కరుటూరు నరసింహారావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : జిల్లాలో ఇటి వల జరిగిన సాగునీటి సంఘాలు ఎన్నికల్లో 95 శాతం ఏకగ్రీవం కాగా, దాదాపు అన్ని స్థానాల్లోను సాగునీటి సంపూధ్యక్షులు, ఉపాధ్యక్షులు కూటమి నేతలు గెలుపొందారు. ఈ సాగునీటి సంఘాల అధ్యక్షులు డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులను ఎన్నుకొనే క్రమంలో ఈనెల17 తారీకు స్థానిక రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి అధ్యక్షతన కొత్తపేట ఆర్డిఓ గోపాలపురం డీసీకి ఎన్నికల అధికారిగా పి శ్రీకర్, అసిస్టెంట్ రిటర్న్ అధికారిగా ఆత్రేయపురం తహసిల్దార్ పి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగగా గోపాలపురం సాగునీటి సంఘాల అధ్యక్షులు కరటూరి నర సింహారావు, ఉపా ధ్యక్షులుగా మైగాపుల పుష్పావతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కరటూరి నర సింహారావు మాట్లాడుతూ రైతులకు ఆయకట్టు పరిధిలో సాగునీటి ఇబ్బందులు, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో ఆయా గ్రామాల కూటమి నాయకులు (తెలుగుదేశం, జనసేన బిజెపి) అధిక సంఖ్యలో పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులను, ఉపాధ్యక్షులను, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

బండారు ప్రచారం

విశాలాంధ్ర - కాకినాడ : తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ మీాజ ఇండిపెండెంట్ అభ్యర్థి బండారు రామమోహన్‌రావు తన ప్రచారంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నియోజక వర్గంలో గల పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, బార్ కౌన్సిల్, ఐఎంఎ కార్యాలయాలను సందర్శించి గ్రాడ్యుయేట్లను ఓటు కోసం అభ్యర్థించారు. అధ్యాపకలు, ఉపాధ్యాయులు, డాక్టర్లు, న్యాయవాదులు, విద్యార్థి సంఘాల నాయకులను వ్యక్తిగతంగా కలిసి మద్దతు కోరారు. ఆయా ఏరియాల్లో గల ఆంధ్రా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొని గ్రాడ్యుయేట్లును ఉద్దేశించి ప్రసంగించారు. తాను ఎన్నికైతే చేపట్టబోయే కార్యక్రమాలు గురుంచి వివరించారు. మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించవలిసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డా మధుర నరసింహమూర్తి, రంకిరెడ్డి శ్రీనివాస్, వీరిన గోపాలం, టి సుందర రామయ్య, బాదం సుధాకర్ రెడ్డి నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు.

మంత్రి నారాయణకు మున్సిపల్ సిబ్బంది వినతి

విశాలాంధ్ర - సామర్లకోట : పెద్దాపురం పట్టణ మున్సిపల్, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ సిబ్బం ది, వాటర్ హౌస్ వర్కర్స్, పార్క్ వర్కర్స్, డ్రైవర్‌ల సమస్యలపై 10 రోజులుగా చేస్తున్న సమ్మెకు సంభందించి ఆందోళనలో ఉన్న సిబ్బంది రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు వినతిపత్రం అందజేశారు. బుధవారం సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామంలోని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప గృహంలో జరిగిన ప్రత్యేక సమావేశానికి విచ్చేసిన సందర్భంగా సిబ్బంది కుడా చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) నేత్రత్వంలో మున్సిపల్ మంత్రిని కలిసి వారి సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర నాగేశ్వరరావు, సుంకర సత్తిరాజు, వెంకటరమణ, రామకృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

రైస్‌మిల్ పై విజిలెన్స్ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని మోదుకూరు గ్రామం శ్రీ లక్ష్మీ గణపతి రైస్ మిల్లులో బుధ వారం సాధారణ తనిఖీల్లో భాగంగా విజిలెన్స్ డీఎస్పీ తాతారావు నేతృత్వంలో సివిల్ సప్లైస్ లీగల్ మెట్రాలజీ విభాగాలకు చెందిన అధికారుల బృందం తనిఖీ నిర్వహించింది. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఏ విధమైన నిల్వలు గుర్తించలేదని అధికారులు తెలిపారు. లీగల్ మెటరాలజీ అధికారులు స్టాంపింగ్ రెన్యువల్ చేయించమని ఆదేశించినట్లు సమాచారం. ఈ తనిఖీలలో విజిలెన్స్ సీఐ నాగ వెంకట రాజు, విజిలెన్స్ ఎమ్మార్వో విజయ్ కుమార్, ఎంఎస్ఓ పద్మ, లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు.

వ్యక్తిగత, సామాజిక శుభ్రత అవసరం

ఈవోఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి

విశాలాంధ్ర - పెదపూడి : భారతదేశానికి పట్టు కొమ్మలైన పల్లెలు పచ్చగా ఉండాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, సామాజిక శుభ్రత పాటించాలని ఈవోఆర్డి ఎం ఎస్ఎన్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సుస్థిరాభి లక్ష్యాలపై రెండోరోజు శిక్షణా తర గతులు నిర్వహించారు. చెత్త సమస్యకు చెత్త నుండి సంపద కేంద్రాలు నిర్వహణ ఒకటే మార్గమని ఎంఎస్ఎన్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలోఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లా శ్రీనుకు సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర - పిఠాపురం : మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్ఎన్ వర్మ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు యువత ప్రెసిడెంట్ నల్లా శ్రీనివాస్‌కి రూ. 1,27,800ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ పేదలందరికీ అత్యుత్తమ వైద్యం కోసం పార్టీకి కష్టపడిన కార్యకర్తలకు పార్టీ ఆదుకుంటుందని తెలిపారు. కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలయితే కుటుంబం మొత్తం కలత చెందుతుందని, కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి గురి కావడం నిజంగా భాధాకరమన్నారు. మీకు కష్టం ఎదురైనపుడు కుటుంబంలో చంద్రబాబు పెద్దకొడుకుగా ఆదుకుంటాడని మాటిచ్చారని, ఆ మాట ఇప్పుడు నిలుపుకుంటూ ఆసుపత్రి ఖర్చుల కోసం చంద్రబాబు నాయుడు తమ వంతుగా సీఎం సహాయనిధి మంజూరు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో నామా దొరబాబు, సోము సత్యనారాయణ, సకుమళ్ళ గంగాధర్ రావు, అల్లవరపు నగేష్, అద్దూరి శ్రీను, కర్నాసుల రాజా, కోళ్ళ బంగారు బాబు, రాయుడు శ్రీను, గొడుగుల సూరిబాబు పాల్గొన్నారు.

మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి మల్లాడి కృష్ణారావు

విశాలాంధ్ర - యానాం : యానాం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ మున్సిపల్ కళ్యాణ్ మండపంలో జరిగిన డ్వాక్రా సంఘాల రుణాల మంజూరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అక్కడ నడుస్తున్న ఈ పావలా వడ్డీ రుణాన్ని పుదుచ్చేరి ప్రాంతమైన యానాంలో పైలెట్ ప్రాజెక్టుగా యానాంలో ప్రారంభించారని, ప్రస్తుతం ఒక్కొక్కరికి లక్ష చొప్పున గ్రూపు మొత్తానికి పదిమందికి కలిపి 10 లక్షల వరకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తారన్నారు. రానున్న రోజుల్లో ఒక్కొక్కరికి రెండు లక్షల50వేలు అందేలా ఓకొక్క గ్రూప్‌కు 25 లక్షలు ఇచ్చేలా తాను బాధ్యత తీసుకుంటానని ఈ సందర్భంగా మహిళలకు తెలిపారు. తీసుకున్న రుణం తప్పని సరిగా కట్టాలే తప్ప రుణమాఫీలు, రాయతీలు వంటివి ఉండవు అలా అని ఏ రాజకీయ నాయకుడు చెప్పిన నమ్మవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఓ మునిస్వామి, పుదుచ్చేరి ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, స్థానిక శాసనసభ్యుడు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, మున్సిపల్ కమిషనర్ డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

స్టేషన్ ఆవరణ శుభ్రతకు చర్యలు : ఎస్సై

విశాలాంధ్ర - ఆలమూరు : స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రతకు చర్యలు చేపట్టినట్లు ఎస్సై ఎం అశోక్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన సిబ్బందితో కలిసి ఆవరణలో జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోలీస్ స్టేషన్‌కు విశాలమైన ప్రాంగణం ఉందని అందులో అడవిని తలపించేలా వివిధ రకాల మొక్కలు, పొదలుగా ఏర్పడి వివిధ క్రిమి కీటకాలకు నిలయంగా తయారయిందన్నారు. జెసిబి సాయంతో పెద్దసైజు మొక్కలను ఇప్పటికే శుభ్రం చేశామన్నారు. ప్రాంగణ మొత్తాన్ని మరింత పరిశుభ్రం చేసి క్రీడలకు అనుకూలంగా తయారు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో విద్యార్థులు తమ ఆసక్తిగల ఆటలను మెరుగుపరుచుకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.

కోతకు గురవుతున్న మత్స్యకార గృహాలు అల్పపీడనంతో ఎగిసిపడుతున్న అలలు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తీర ప్రాంతంలో సముద్రపు అలలు ఎగసిపడుతున్నాయి. దీంతో ఉప్పాడ, కోనపాపేట తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకార గృహాలు కళ్లముందే సముద్ర గర్భంలో కలుస్తున్నాయి. సముద్ర అలలు ఎగసిపడు తుండడంతో తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తీర ప్రాంత గ్రామాలకు శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని మత్స్యకారులు కోరుతున్నారు.

ఏక సభ్య కమిషన్ పర్యటనపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - కాకినాడ : ఈ నెల 19న ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ కాకినాడ జిల్లా పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ కాకినాడ జిల్లా పర్యటన నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, సాంఘిక సంక్షేమం, రెవెన్యూ పోలీస్ ఇతర శాఖల అధికారులతో సన్నాహక ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు షెడ్యూల్ ఉపకులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ గురువారం కాకినాడ జిల్లాలో పర్యటించనున్నదన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేయాలన్నారు. గురువారం తొలుత ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు జిల్లా స్థాయి అధికారులతో కమిషన్ సమావేశం అవుతుందని, అనంతరం 11 గంటల నుంచి 2 రెండు గంటల వరకు కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో వివిధ ఎస్సీ ఉపకులాల వర్గాల నుంచి వినతులు, విజ్ఞప్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. క్రమ పద్ధతిని అనుసరించి అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు, ఆర్డీవో మల్లిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జ్ జేడీ జి శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట రెవెన్యూ సదస్సు రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ప్రజలకి క్షేత్ర స్థాయిలో భూ సంబంధ సమస్యలు వారి ప్రత్యక్ష హాజరు సమయంలో రికా ర్డులను పరిశీ లించడం, వాస్తవ పరిస్థితిని వివరించడం కోసం గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వ హిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. బుధవారం రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట గ్రామ రెవెన్యూ సదస్సు ప్రాంతానికి మధ్యాహ్నం 3.30 గంటలకి కలెక్టర్ ఆకస్మికంగా వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూ సదస్సులని ఉద యం నుంచి సాయంత్రం వరకూ నిర్వహించి, ప్రజలు భూ సంబంధ అంశాలపై ఎన్నో అర్జీలను స్వీకరించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు హాజరై వాటికీ పరిష్కార మార్గం చూపడం జరుగుతోందని అన్నారు. ఈ సదస్సుల్లో వస్తున్న ప్రతి అర్జీని పిజిఆర్ఎస్ పోర్టల్ లో అప్లోడ్ చేసి, అధికారులను జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సు సమయంలో రికార్డుల పరిశీలనకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరిం చిన ఆర్జీలకు జవాబుదారీతనం తో కూడిన పరిష్కారం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, పి జయ సూర్య కుమార్, రెవెన్యూ సిబ్బంది , సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో వైభవ్ జ్యూయలరీ ప్రారంభం

విశాలాంధ్ర - అమలాపురం : వైభవ్ జ్యూయలర్స్ అమలాపురంలో గొప్ప ప్రారంభం అయింది. కోస్తా ఆంధ్రా, తెలంగాణలో ప్రముఖ ప్రాధాన్యత కలిగి వినియోగదారుల ఆదరాభిమానాలతో విశాఖపట్నం, గాజువాక, గోపాలపట్నం, అనకాపల్లి, కాకినాడ, రాజమహేంద్రవరం, తుని, పార్వతీపురం, బొబ్బిలి, శ్రీకాకుళం, విజయనగరం, రాజాం, అనంతపురము, దిల్ షుక్ నగర్, ఏఎస్ రావ్ నగర్ ఉ మంచిర్యాల, తెలంగాణలో 16 బ్రాంచీలతో వైభవ్ జ్యూయలర్స్(మనోజ్ వైభవ్ జెమ్స్ 'ఎన్' జ్యూయలర్స్ లిమిటెడ్) ప్రసిద్ధి పొందింది. నేడు మెయిన్ రోడ్, అమలాపురములో వైభవ్ జ్యూయలరీ 17వ షోరూంను విశిష్ట అతిథిలు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ప్రారంభించగా, వైభవ్ సంస్థల సిఎమ్‌డి భారతమల్లికా రత్న కుమారి గ్రంధి, హోల్టైమ్ డైరెక్టర్, సాయి కీర్తన గ్రంధి, సిఓఓ గౌంట్ల రాఖాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిందూరి వెంకటేష్, అమరేంద్ర గ్రంధి ఎండి వైభవ్ జ్యూయలర్స్, బీవీసీ కనకయ్య అల్లాడి శరత్ బాబు , ఇతర సిబ్బంది పాల్గొన్నారు. వైభవ్ సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, జె రఘునాథ్ మాట్లాడుతూ వినియోగదారులకు అద్భుతశ్రేణిషాపింగ్ అనుభవంతో పాటు విస్తృత శ్రేణిలో 916హాల్మార్క్ బంగారు ఆభరణాలు, సర్టిఫైడ్ డైమండ్స్ లభిస్తయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, నల్లా స్వామి నాయుడు పాల్గొన్నారు.

పెళ్లి వేడుకలో మాజీ మంత్రి వనిత

విశాలాంధ్ర - నల్లజర్ల : మండలం సింగ రాజు పాలెం గ్రామంలో వై యస్ ఆర్‌సీపీ కార్యకర్త వివాహ వేడుకలో మాజీ హోమ్ మంత్రివర్యులు, వైఎస్ఆర్సిపి గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి తానేటి వనిత పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమెతో పాటు బంక అప్పారావు , ముప్పిడి వెంకటరత్నం, వామిశెట్టి పరమేశ్వర రావు, ఎంపీటీసీ సభ్యులు శ్రీమతి వామిశెట్టి పావని, మునాఫ్, నెక్కలపూడి విజయ లక్ష్మి, నక్క పండు, కరుటూరి గణేశ్వర రావు, అచ్యుత పెద్ద కాపు, గోతం కృష్ణ యాదవ్, వైసిపి నాయకులు ఉన్నారు.

బీజేపీ బూత్ స్థాయి అధ్యక్షుల నియామకం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : పట్టణంలోని బీజేపీ బూత్ అధ్యక్షుల నియామకాలను ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు పైలా సుభాష్ చంద్రబోస్ సారధ్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటర్నింగ్ ఆఫీసర్ కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు విచ్చేసి బూత్ స్థాయి అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో 20 వార్డులకు 22 మంది బూత్ స్థాయి అధ్యక్షు లను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధ్యక్షులు గంట శివ, కర్రోతు నీలకంఠేశ్వరరావు, కర్రోతు జానకి రామయ్య, గద్దె రామకృష్ణ, కార్యకర్తలు చింతల పాండవులు, కర్రోతి గణేష్, నందా పార్థసారథి, పైల ప్రసాద్ పాల్గొన్నారు.

జెఎన్‌టియుకె మహిళల బాస్కెట్‌బాల్‌లో ఆదిత్య విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని సూరం పాలెంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు జెఎన్‌టియుకె బాస్కెట్ బాల్ విమెన్ టీంకు ఎంపిక అయినట్లు యూనివర్సిటీ సంబంధిత అధికారులు నుంచి ఉత్తర్వులు అందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. 20 నుంచి 24వతేదీ వరకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కొట్టయ్యంలో నిర్వహించు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొను జెఎన్టియుకె బాస్కెట్ బాల్ విమెన్ టీంకు ఆదిత్య విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని డా ఆదిరెడ్డి రమేష్ అన్నారు. మంచి ప్రదర్శన కనబరిచిన విజేతగా టీం నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్య సంస్థల వైస్ చైర్మన్ డా ఎన్ సతీష్ రెడ్డి, జెఎన్టీయుకె జట్టుకు ఎంపిక కాబడిన పి మాధవి, బి విజయ దుర్గను అభినందిస్తూ చెరో రూ.5000 నగదును అందించి టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్లు, అన్ని విభాగాల అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

సుస్థిరమైన అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర - రాజోలు : గ్రామాలు సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పనిచేయాలని రాజోలు మండల పరిషత్ పరిపాలన అధికారి మామిడిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. రాజోలు బాలురు ఉన్నత పాఠశాలలో బుధవారం రెండవ రోజు మండలంలోని ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి, ఆరోగ్య సిబ్బందికి సుస్థిర అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న తరగతులు అధికారులు, ప్రజా ప్రతినిధులు సద్వినియోగం చేసుకుని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, BALLA MADHU VEERA VENKATA SATYANARAYANA (Old Name), R/o D.No.3-127, Rameswaram (V), Sakhinetipalli (M), Dr.B.R. Ambedkar Konaseema Dt, A.P. Declare that my name changed from BALLA MADHU VEERA VENKATA SATYANARAYANA (OLD NAME) TO BALLA MADHU VEERA VENKATA NAGA SATYANARAYANA MURTHY (NEW NAME), for the purpose of correction of name in passport.

ఫిబ్రవరిలో ఏఐటీయూసీ జిల్లా మహాసభ

విశాలాంధ్ర - అమలాపురం : ఏఐటీయూసీ జిల్లా మహాసభలు వచ్చే ఫిబ్రవరి నెలలో అమలాపురంలో నిర్వహించి సంఘటిత, అసంఘటిత కార్మికులను సంఘటిత పరచి కార్మికులు రైతులు ఐక్య పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశం స్థానిక ఎస్టీయు కార్యాలయం నందు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు సత్తిబాబు హాజరు ముఖ్య

వాసంశెట్టి సత్తి రాజు

అతిథిగా హాజరైనారు. ఏఐటీయూసి జిల్లా కన్వీనర్ వాసం సత్తి రాజు ఎజెండా ప్రవేశపెట్టారు. సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. జిల్లా కమిటీ బాధ్యులు ఉటాల వెంకటేష్, మేడిద శ్రీనివాస రావు, గొరిపర్తి రాజు బండి నాగేశ్వరరావు, అమల దాసు మాచరయ్య, యలగన ఆదినారాయణ పాల్గొన్నారు. సత్తిబాబు మాట్లాడుతూ నేడు కార్మికులు రైతులు ఐక్య పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. నరేంద్ర మోడీ రైతు హామీలు అమలు జరపాలని అన్నారు. అధిక ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు చాలా కష్టంగా జీవిస్తున్నారని వాపోయారు. జిల్లాలో ప్రకృతి వైపరీత్యాల రీత్యా రైతాంగం తీవ్రంగా నలిగి పోతుందని, జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇసుక లభ్యత లేక, ఇసుక రేట్లు సాదారణ ప్రజలకు అందుబాటుకాక, ఈ రెండూ ప్రధాన కారణాలు కాగా, ప్రభుత్వ నిర్మాణాలు అటకెక్కియి. ఇప్పుడు ఇప్పుడే అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు, రాష్ట్రంలో పారిశ్రామికీకరణ లేదు. ఇవి నిర్మాణ రంగ కార్మికుల వెతలు. రవాణా రంగంలో ఆటో రంగం బహుళ ప్రజాదరణ పొందిన రంగము లక్షలాది మంది ఉపాధి కార్మికులు జీవనాధారం ఆటో రంగం. రాష్ట్ర ప్రభుత్వం విధానాలు ఆటో కార్మికులు బ్రతుకు తెరువు పైన నగారా మోగించింది. (భవన నిర్మాణ) కార్మికులు మాదిరిగా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారి దీర్ఘ కాలిక డిమాండ్ అమలు చేయడము ద్వారా కొంతవరకు ఉపశమనం కలుగుతుందని ఆటో కార్మికులు డిమాండ్ చేస్తూన్నారు. రైతులకు 20,000 ప్రోత్సాహం అందిస్తే తప్ప సాగు సాధ్యం కాదని ఈ పరిస్థితిని ప్రజలు పైన పెనుభారంగా మారాయని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకుని రాష్ట్ర ప్రభుత్వం తమను ఆదుకొంటుదని ప్రజలు ముఖ్యమంత్రి చంద్ర బాబు వైపు చూస్తూన్నారని సత్తిబాబు పేర్కొన్నారు.

అమిత్ షా రాజీనామా చేయాలి

- దళిత జాతికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేవుడే
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు -తాటిపాక మధు

విశాలాంధ్ర- కాకినాడ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా..పార్లమెంటులో ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటం దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్య అని, తక్షణమే ఆయన పదవికి రాజీనామా చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఈ మతోన్మాద చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలు, ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలని, అమిత్‌షా క్షమాపణ చెప్పాలన్నారు. ఎన్నిసార్లు అంబేద్కర్ పేరును...పదే పదే అతడిని స్మరించుకుంటారనీ, దానికి బదులుగా ఏదో ఒక హిందూ దేవుడిని స్మరించుకుంటే మీకు ఏడు జన్మలకు స్వర్గం దక్కుతుంది కదా ? అని పేర్కొన్నారు. మాటి మాటికీ అంబేద్కర్ పేరు ఎత్తడం వీళ్లకు పెద్ద ఫ్యాషన్ అయిపోయిందనీ, ఎగతాళిగా మాట్లాడటం తగద న్నారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారంలోకి వచ్చిన విషయాన్ని అమిత్‌షా గుర్తుంచుకోవాలని సూచించారు. నేటి మనువాద మతోన్మాద ప్రభుత్వంలో రాజ్యాంగం, ప్రభుత్వరంగ సంస్థలపైన దాడి చేస్తున్నారన్నారు. ఈ దాడులను వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన అవసరం ముందని తెలిపారు. దళిత పీడిత వర్గాలకు అంబేద్కర్ నిజంగా దేవుడని స్పష్టం చేశారు. తక్షణమే అమిత్‌షా రాజీనామా చేయాలని మధు డిమాండ్ చేశారు.

సంపదను సృష్టించేలా ప్రణాళికలు

- 1.96 లక్షలతో పెట్రోల్ బంకు ప్రారంభం
- దీని ద్వారా నగర పాలక సంస్థకు అదనపు ఆదాయం
- మంత్రి పి.నారాయణ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : నగర పాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసి నిర్వహించనున్న ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంకు) ఇతర కార్పొరేషన్లకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డా.పి.నారాయణ అన్నారు. బుధవారం స్థానిక క్వారీ సెంటర్ రైతు బజారు ప్రక్కన కోటి 95లక్షల 85 వేల రూపాయలతో నిర్మించిన ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంకు)ను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి నారాయణ జిల్లా కలెక్టర్ ప్రశాంతి, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ రాజమహేంద్ర వరంలో నూతనంగా ప్రారంభించుకున్న పెట్రోల్ బంకును స్ఫూర్తిదాయంగా తీసుకొని, రాష్ట్ర వ్యాప్తం గావున్న 123 మున్సిపాలిటీ పరిధిలో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళికలు చేస్తున్నామన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు సంబంధించి వినియోగిస్తున్న వాహనాల ఆయిల్స్ ప్రతి నెలా రూ.25. 54 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ పెట్రోల్ బంకు ఏర్పాటు వలన ఖర్చు ఆదా అవుతుందన్నారు. ఈ బంక్ ఏర్పాటు ద్వారా రోజుకు రూ. 3 లక్ష టర్నోవర్ జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసినప్పటికీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సంపదను సృష్టించే విధంగా ప్రణాళికలను రూపొందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు టాక్స్ రూపంలో కట్టిన రు. 3,200 కోట్లు పుర పాలక సంఘాలకు ఇవ్వకుండా నిలుపుదల చేశారన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి మాట్లాడుతూ ఈ బంక్ నిర్వాహణలో స్వయం సంఘాలోని మహిళకు ఉపాధి కల్పించే విధంగా వారిని విధుల్లోకి తీసు కోంటామన్నారు. డిప్యూటీ కమిషనర్ వెంకట రమణచౌదరి, ఇండియన్ ఆయిల్ సీనియర్ మేనేజర్ ప్రశాంత్ చౌహన్, అధికారులు, ఐఓసిఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ ముఠా గుట్టురట్టు

639 కేజీల రాగి వైర్లు స్వాధీనం

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : వ్యవసాయ క్షేత్రాల్లో ట్రాన్స్ఫార్మర్లలో రాగి వైర్లను చోరీ చేస్తూ జల్సాలు చేస్తున్న ఒక ముఠా సభ్యుల గుట్టును ద్వారకాతిరుమల పోలీసులు రట్టు చేశారు. ఈ ముఠాకు సంబంధించిన ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుండి రూ.6.39 లక్షల విలువ కలిగిన 639 కేజీల రాగి వైర్లను స్వాధీనం చేసుకున్నారు. ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి కొమ్మి ప్రతాప్ శివ కిషోర్, అదనపు ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు వివరాలను వెల్లడించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి అందులో ఉన్న రాగి వైర్లు ముగ్గురు నిందితులు చోరీ చేస్తూ జల్సాలు చేస్తున్నారు. జిల్లాలోని ద్వారకాతిరుమల, భీమడోలు, లక్కవరం, తడికలపూడి, టీ.నరసాపురం పోలీస్ స్టేషన్ పరిధిలలో మొత్తం 41 ట్రాన్స్ఫార్మర్లలోని రాగి వైర్లను దొంగిలించారు. దీంతో జిల్లా ఎస్పీ కిషోర్ ఆదేశాల మేరకు డిఎస్పి శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో భీమడోలు సీఐ విల్సన్ ఆధ్వర్యంలో ద్వారక తిరుమల ఎస్సై సుధీర్ తన సిబ్బందితో ఒక బృందంగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ద్వారక తిరుమల మండలం జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన మానుకొండ వెంకటరావు, జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ముగ్గళ్ల దుర్గాప్రసాద్, ముగ్గళ్ల శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని విచారణ చేయడంతో అసలు విషయం వెలుగు చూసింది. మీరు చెడు వ్యసనాలకు బానిసై తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలని దుర్భుద్ధితో గత కొంతకాలంగా ఒక ముఠాగా ఏర్పడి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాన్స్ఫార్మర్లలో ఉన్న రాగి వైర్లు చోరీ చేసి జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ఉక్కుర్తి వెంకటేశ్వరరావుకు చెందిన పాత ఇనుప సామాన్ల కొట్టులో విక్రయిస్తున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, రిసీవర్ ఉక్కుర్తి వెంకటేశ్వరరావు నుంచి 539 కేజీల కరిగించిన రాగి వైర్ల దిమ్మలను, 100 కేజీల రాగి వైర్లను స్వాధీన పరుచుకున్నారు. ఈ రాగి వైర్ల విలువ బహిరంగ మార్కెట్లో 6,39,750 లక్షలు ఉంటుందని ఎస్పీ కిషోర్ తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్, సిబ్బంది యుజే.విల్సన్, సిబ్బంది య.శ్రీనివాసరావు, ఎం వెంకటేశ్వరరావు, ఎన్ మురళీకృష్ణ, వి.ప్రకాష్ బాబులను ఎస్పి కిషోర్ అభినందించారు.

నేటి నుంచి సుపరిపాలన వారోత్సవాలు

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ప్రశాసన్ గావోన్ కి ఓర్ - 2024 కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఈ నెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే గుడ్ గవర్నెన్స్ వీక్ (జిజిడబ్ల్యూ) ప్రచార కార్యక్రమాన్ని ఏలూరు జిల్లాలో విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో గుడ్ గవర్నెన్స్ వీక్ (జిజిడబ్ల్యూ) ప్రచార ప్రణాళికపై కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రశాసన్ గావోన్ కి ఓర్ - 2024 కార్యక్రమం నిర్వహణకు జిల్లాలో విస్తృతమైన ప్రచారాన్ని,ప్రజల్లో అవగాహనను పెంచాల్సిన అవసరం వుందన్నారు. భారత ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం ఆధ్వర్యంలో సాగుతోన్న ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి, పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన పెంచాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీలు వర్క్ షాపులు క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి నిర్వహించాలన్నారు. ఈ నెల 23వ తేదీన సుపరిపాలన వారోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా గోదావరి సమావేశం మందిరంలో వర్క్ షాప్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఇంచార్జ్ జెడ్పి సీఈఓ,డి ఆర్‌డిఏ పిడి డా. ఆర్. విజయరాజు,సోషల్ వెల్ఫేర్ జె.వి.జయ ప్రకాష్,జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ,ఐసిడిఎస్ పిడి పి.శారద, డ్వామా పిడి సుబ్బారావు, పిడి ఆర్ఐఓ చంద్రశేఖర్, డీపీఆర్వో రామచంద్ర రావు తదితరులు హాజరయ్యారు.

జిల్లా అభివృద్ధికి సహకరించాలి: కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్ర ప్రభుత్వం విజన్ కు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు తమ వంతు సహకారం అందించాలని, విరివిగా రుణాలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిసిసి, డి.ఎల్.ఆర్.సి (బ్యాంకర్ల) సమావేశాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజన్ కు అనుగుణంగా బ్యాంకులు జిల్లా అభివృద్ధికి సహకరించాలని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో రుణాల మంజూరులో జాప్యం చేయడం సరైనది కాద న్నారు. అవసరమైన ఏ పత్రాలనైనా అందజేయడానికి వ్యవసాయ శాఖ సిద్ధం గా ఉందని తెలిపారు. రైతులకు వున్న వ్యక్తిగత రుణాలను వ్యవసాయ రుణా లకు సాకుగా చూపించరాదని, వ్యవసాయ రుణము అనేది తప్పనిసరిగా మంజూరు చేయాల్సిన విషయం అన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరానికి 1,08,330 సిసిఆర్సి కార్డులు జారీ లక్ష్యం కాగా ఇప్పటివరకు 87,178 కార్డు లను జారీ చేశామన్నారు. రబీ సీజన్లో లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుం దని తెలిపారు. నాబార్డ్ ఏజీఎం ఆర్.కె హనుమ కుమారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్.ఎం పి.సంగీత కుమారి తదితరులు మాట్లాడారు. ఆర్థిక అంశాల అవగాహనపై సందేహాలు, సమాధానాలు, వయో వృద్ధులకు ఆర్థిక అక్షరాస్యత, ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలకు సంబంధించిన బుక్ లెట్స్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్, నాబార్డ్ డీడీఎం టి.అనిల్ కాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకు కంట్రోలర్స్, బ్యాంకు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడలోని మెక్లారిన్ గ్రౌండ్లో శ్రీదుర్గా ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. బుధవారం సాయంత్రం ఈ ఎగ్జిబిషన్‌ను పారిశ్రామికవేత్త గ్రంధి బాబ్జి ప్రారంభించారు. అండర్ వాటర్ టన్నెల్, జల కన్య వంటివి ఆకర్షణగా నిలిచాయి. ఎగ్జిబిషన్ గేటు సొర్ర చేప ఆకారంలో వెళ్లేందుకు మార్గంగా ఏర్పాటు చేశారు. సొర్ర చేప నోటిలోనికి వెళ్తున్నట్లుగా ఆహ్లాదంగా అరుదైన రీతిలో దీనిని డిజైన్ చేశారు. కాకినాడ నగర పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎగ్జిబిషన్ను తిలకించాలని బాబ్జి కోరారు. ఈ కార్యక్రమంలో కవుడ మాజీ డైరెక్టర్ గట్టి సత్యనారాయణ నాయకులు బచ్చు శేఖర్, బొబ్బిలి గోవిందు, చింత కామేష్, నేమాని సత్యనారాయణ, దవులూరు భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ప్రజ్ఞలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల ఆవరణలో ఛైర్మన్ బండారు నాగబాబు ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ప్రభుత్వ వైద్యులు జనరల్, రక్త, కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్రీరామ్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. అలాగే శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బందిచే నేత్ర పరీక్షలు నిర్వహించారు. పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించడం ద్వారా రక్త హీనతను తగ్గించవచ్చని వైద్యులు శ్రీరామ్ తల్లి తండ్రులకు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల డైరెక్టర్లు మట్టే శ్రీనివాసరావు, బండారు శ్వేత, రాజపూడి పిహెచ్‌సి హెల్త్ ఎడ్యుకేటర్ ఉమామహేశ్వరరావు, డి శ్రీనివాస్, కమలకుమారి, కాలేజ్ ప్రిన్సిపాల్ అభి, స్కూలు హెచ్ఎమ్ సోఫియా, శ్రీనివాస్, పవన్, వైద్య సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు : తహశీల్దార్ సూర్యప్రభ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : రెవెన్యూ సదస్సులు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు పరిష్కరించవచ్చని తహశీల్దారు సూర్యప్రభ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమం బుధవారం మండలంలోని గజ్జనపూడి గ్రామ సచివాలయ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో 8 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తాసిల్దారు తెలియజేశారు. అనంతరం తాసిల్దారు భూ సమస్య నిమిత్తం గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి అప్పలరాజు, టిడిపి నాయకులు పల్లా గోపి, డి కృష్ణ, వీఆర్వోలు దేవత, రాజేష్, జక్కయ్య, గ్రామ సచివాలయ సర్వేయర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే గ్రామాభివృద్ధి

ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రజా ప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితో గ్రామాభివృద్ధి సాధ్యమని ఎంపిపి గొల్లపల్లి బుజ్జి పేర్కొన్నారు. సుస్థిరమైన, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన గ్రామ సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన మండల స్థాయి శిక్షణా తరగతులు బుధవారంతో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమంకు ఎంపిపి గొల్లపల్లి బుజ్జి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమములో భాగంగా "వాష్ (నీరు, పారిశుద్ధం మరియు పరిశుభ్రత), స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయాలతో కూడిన గ్రామం, సుపరిపాలన ఉన్న గ్రామం, మహిళా స్నేహపూర్వక గ్రామం" అంశాలపై శిక్షణను ఇచ్చారు. అలాగే బృంద సమీక్ష, క్విజ్‌లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. గ్రామాలకు పూర్వవైభవం తీసు కొచ్చేందుకు సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక నిధులు కేటాయిస్తూ, అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.

రబీ 2024-25 పంట నమోదు ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం కె నాయకంపల్లి, పి నాయకంపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది. కార్యక్రమం మండలం వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ 2024-25 పంట నమోదు ప్రారంభం అయినది. కావున దాళ్వా పంట సాగు చేసే ప్రతి రైతు పంటనమోదుతో పాటు రబీ 2024-25 ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన క్రింద ఆధార్, పట్టాదారు, బ్యాంక్ బుక్, సాగు ధ్రువీకరణ పత్రంతో దగ్గరలోని కస్టమర్ సర్వీస్ సెంటర్‌లో నమోదు చేయించుకుని రశీదు పొందాలని దీని నమోదుకు చివరి తేదీ 31అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో చంద్రమౌళి , విఏఏ జాన్, రైతులు పాల్గొన్నారు.

ముగ్గురి హత్య కేసులో 12 మంది అరెస్ట్

- చాటింపు వేయించి పథకం ప్రకారం హత్యలు
- పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో ఈనెల 15వ తేదీ జరిగిన ముగ్గురు హత్య కేసులో పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్, క్రైమ్ సీఐ అంకబాబులతో కలిసి పోలీస్ స్టేషన్లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీహరి రాజు మాట్లాడుతూ వేట్లపాలెం గ్రామంలో కరెంట్ ఆఫీస్ సమీపంలో గల పూడ్చబడిన మాల చెరువు స్థలము దగ్గరలో కార్దాల పండు ఇంటి నిర్మాణం చేసుకుంటుండగా, ఆ గ్రామంలో ఎస్సి కులముకు చెందిన బచ్చల జకరయ్య, బచ్చల మోషే, బచ్చల బిల్లప్పన్న అనే బుల్లెప్పిలు మాలల చెరువును ఆక్రమించినారని. ఫిర్యాది భర్త అయిన పండును బిల్డింగ్ కట్ట వద్దని ఎన్ని సార్లు చెప్పిన ఆపకుండ నిర్మాణం చేస్తుంటే 15 తేదీన సాయంత్రం స్లాబ్ వేసుకొనుచుండగా, ఆ విషయం తెలిసి బచ్చల మోషే ఎస్.సి పేటలో అక్రమ కట్టడం కడుతున్నారు. ఆ ఆకట్టడాన్ని ఆపాలి అని చాటింపు వేయించి, పథకం ప్రకారం మరణ ఆయుధాలను పెట్టుకొని ముద్దాయిలు బచ్చల జకరయ్య, బచ్చల బిల్లప్పన్న అనే బుల్లెప్పి, బచ్చల దొరయ్య అనే దొరబాబు, బచ్చల రాము అనే పెద్దోడు, బచ్చల రాజకుమార్ అనే అడవి రాముడు, బచ్చల చంద్రరావు, గుల్ల సన్నీ, శికోటి రాజేంద్రప్రసాద్, బచ్చల గోపి, బచ్చల గవరయ్య అనే చంటి, బచ్చల రాజు, గుడాల సునీల్, బచ్చల సూర్యకాంతం, బచ్చల భాగ్యవతి, ద్రోణం సత్యవేణి మరి కొంతమంది అక్కడికి వెళ్ళి, బచ్చల జకరయ్య మోషే బుల్లప్పన్న వాళ్ళ అనుచరులు అందరూ మూకుమ్మడిగా మాల చెరువు స్థలమును కార్దాల పండు ఆక్రమించి బిల్డింగ్ కట్టుచున్నారని. ఎన్ని సార్లు చెప్పిన ఆపకుండా ఈరోజు స్లాబ్ వేస్తున్నాడని, అతని పై బల ప్రయోగం చేసిగాని, లేకపోతే చంపి అయిన ఆ స్థలమును స్వాధినం చేసుకోవాలనే సమిష్టి సంకల్పంతో, ఒక లక్ష్యంతో ఎస్సి పేటలోని బచ్చల జకరయ్య, బచ్చల మోషే, బచ్చల బుల్లప్పన్నలు పేటలోని వారితో సమావేశమై పథకం ప్రకారము కార్దాల పండు నిర్మిస్తున్న బిల్డింగ్ వద్దకు వచ్చి దొమ్మిగా మరణ ఆయుధాలతో దాడిచేశారు. కార్దాలి సంజీవ రావుకు వరుసకు అన్నయ్యలు అయిన కార్దాల ప్రకాశరావు, కార్దాల చంద్రరావు, కార్దాల ఏసుబాబులు చనిపోయినారు. కార్దాల సంజీవ రావు, కార్దాల పండు, కార్దాల దావీదు, కార్దాల బాబీ గాయాలు అయినవి. అని తెలియజేశారు ఈ కేసులో ఇప్పటివరకు 1) బచ్చల జకరయ్య ఏ జగన్ ఏ చిన్నోడు, 2) బచ్చల మోషే, 3) బచ్చల బిల్లప్పన్న అనే బుల్లెప్పి, దొరయ్య అనే దొరబాబు, 5) బచ్చల రాము అనే పెద్దోడు, 6) బచ్చల గోపి, 7) బచ్చల గవరయ్య అనే చంటి, 8) బచ్చలరాజు, 9) బచ్చల సూర్యకాంతం, 10)బచ్చల భాగ్యవతి, 11) ద్రోణం సత్యవేణి, 12) కొత్తపల్లి చిన్నయ్య. లను అరెస్టు చేశామని కోర్టుకి హాజరు పరుస్తామని వారి వద్ద నుండి ఐదు కత్తులు మూడు కర్రలు ఆటో స్వాధీనపరచుకున్నట్లు పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు తెలియజేశారు.

ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు భారత్ గౌరవ్ అవార్డు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. చిన్న వయసు ఎంపీగా, కాకినాడ జిల్లా అభివృద్ధిపై తనదైన మార్క్ చూపిస్తున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఇటీవల న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పాల్గొన్న తొలి ఎంపీగా చరిత్ర సృష్టించగా తాజాగా ప్రతిష్టాత్మక భారత్ గౌరవ్ అవార్డును అందుకున్నారు. పిన్న వయసులోనే వ్యాపారవేత్తగా రాణించి ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సేవలను గుర్తించిన భారత్ గౌరవ్ అవార్డు ఫౌండేషన్ నిర్వాహకులు భారత్ గౌరవ్ అవార్డును అందజేశారు. బుధవారం న్యూఢిల్లీలో ఒక ప్రైవేట్ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి చేతుల మీదుగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఈ అవార్డును అందుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో 5 మంది ఎంపీలకు ఈ అవార్డును ప్రధానం చేయగా అందులో కాకినాడ ఎంపీకి స్థానం దక్కడం గమనార్హం. ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత్ గౌరవ్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. వ్యాపారవేత్తగా రాణిస్తున్న తనను గుర్తించి రాజకీయంగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. భారత్ గౌరవ్ అవార్డు అందుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు.

సుస్థిరాభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకోవాలి

విశాలాంధ్ర - ఆలమూరు : గ్రామ పంచాయతీలు సుస్థిర అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ఎస్ఆర్డిసీ అబ్జర్వర్ శ్రీనివాస్, డిఎల్‌డిఒ ఎస్‌టివి రాజేశ్వరరావు, ఎంపిడివో, ఇంచార్జ్ డిఎల్‌పిఒ రాజు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ద్వారా లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎల్ఎస్డిజి) మీద ఎంపీడీవో రాజు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం లోనూ, స్త్రీ శక్తి కార్యాలయంలోను సర్పంచులకు, ఎంపీటీసీలకు, కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులకు రెండవ రోజైన బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించి పూర్తి చేశారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ 2025-26 ప్రజా ళికను సిద్ధం చేసుకొని పంచాయతీలు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే దిశగా సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, ఎంఈఓలు బి అప్పాజీ, సుబ్బరాజు, ఏపీఎం ధనరాజు, ఏపీవో అరుణకుమారి పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర - కరప : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమగ్ర గ్రామీణ సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై మండల శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని అందించామని పంచాయతీ విస్తరణ అధికారి సాలాది శ్రీనివాసరావు తెలిపారు. గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా మానవ వనరుల అభివృద్ధి, చైల్డ్ డెవలప్మెంట్, పర్యావరణం, వ్యవసాయం, వనాలను పెంచడం, డ్రైనేజీలు, మంచినీటి సదుపాయాలు, రోడ్లు మరమ్మతులు, వంటి మౌలిక వసతులపై దృష్టి సారించి ముందుకు వెళ్లాలని తెలియజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాంజీ హీరాలాల్, రత్నకుమారి, ఆర్డబ్ల్యూఎస్ వర్ధన్ పాల్గొన్నారు.

మహిళలకు కొవ్వొత్తుల తయారీలో శిక్షణ

విశాలాంధ్ర - కడియం : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలు ఎంతో తోడ్పడతాయని డిఆర్డిఏ పిడి ఎన్ఎస్ఎస్ఎన్ మూర్తి, కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ పేర్కొన్నారు. కడియం మండల ప్రజా పరిషత్ ఆవరణలోని వెలుగు కార్యాలయంలో రాజమండ్రి యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కొవ్వొత్తుల తయారీలో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో కొవ్వొత్తుల తయారీలో మెలకువలను నేర్పించేందుకు కడప నుండి ప్రత్యేకంగా తీసుకుని వచ్చిన ట్రైనర్ ఖాదర్ బీ మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. కొవ్వొత్తులు వెలుగుతున్నంతసేపు సువాసనలను వెదజల్లే విధంగా శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధికి అవసరమైన శిక్షణనిచ్చి ప్రోత్సహించుటకు రాజమండ్రి యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. మహిళలు శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఇతరులకు ఉపాధి చేకూర్చేవిధంగా ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అలాగే వీరు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే వీరి సౌజన్యంలో కడియం మండలంలో ఉత్పత్తి అయ్యే మిగులు పుష్పాలతో సువాసనలు వెదజల్లే అగరబత్తిల తయారీలో పలువురు మహిళలకు శిక్షణ ఇచ్చామని, వారికి సుమారు రూ.3 లక్షలతో యంత్ర సామాగ్రి, పెట్టుబడికి నగదు సమకూర్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ టి శ్రీనివాసు, హార్టికల్చర్ హెచ్ఓడి సుధీర్ కుమార్, వెలుగు ఇన్చార్జ్ ఏపిఎం ఎం నాగభూషణం, సీసీలు ఎస్ పద్మారావు, వి రాజబాబు, పలువురు మహిళలు పాల్గొన్నారు.